కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
గురువారం 01, జనవరి 2026 16 పేజీలు



# హ్యాపీ న్యూఇయర్

- 2025 కు వీడ్కోలు
- నేడు న్యూ ఇయర్ వేడుకల నిర్వహణ
- నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

2 లో..



# పెరిగిన మహిళా నేరాలు

2 లో..



- సవాల్ గా మారిన సైబర్ నేరాలు ఉమ్మడి
- జిల్లా వార్షిక నేర నివేదిక

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

శాంతి భద్రతలను నిరంతరం పర్యవేక్షించే పోలీస్ శాఖ పనితీరు రోజురోజుకు వెనుకబడుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెరిగిన నేరాలను కట్టడి చేయలేక ఆదాయ రాబడి మార్గాలను మాత్రమే లక్షంగా ముందుకు సాగుతూ పనిచేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.నాలుగు గోడల మధ్యలో కూర్చొని సాంకేతిక పరిజ్ఞానం పేరిట కాలయాపన చేయడం తప్ప కేసులు పరిష్కారంలో చొరవ చూపెట్టడం లేదని 2025 నేర వార్షిక నివేదిక చూస్తే అర్థమవుతుందనే చెప్పుకోవచ్చు..ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో కరీంనగర్,రామగుండం కమిషనరేట్లతోపాటు రాజన్న సిరిసిల్ల,జగిత్యాల జిల్లాలు ఉన్నాయి.ఉమ్మడి జిల్లా పరిధిలోని పోలీస్ శాఖ పనితీరు చూస్తే వాస్తవాలను చూపెట్టడంలో ఒకరికి మించి మరొకరు పోటీపడినట్లు తెలుస్తుంది. ఎప్పటిలాగే ప్రతి ఏడు గత ఏడాది కంటే నేరాలు తగ్గాయని పనితీరు పెరిగిందని గొప్పగా చెప్పుకునే పోలీసులు ఈసారి కూడా అదే చేశారనే ఆరోపణలు





# కొండగట్టులో పవన్ కళ్యాణ్ పర్యటనకు భారీ బందోబస్తు

2 లో..

## పరిశీలన జరిపిన ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్, ఎస్పీ

మల్యాల, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం కు ఈనెల 3 న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాక సందర్భంగా బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు, ఈ సందర్భంగా, పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లను , భక్తులకు ఇబ్బందులు కలవకుండా, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, పార్కింగ్ ఏరియా, హెలిప్యాడ్, ప్రాంతాలను పరిశీలించి రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో గట్టి పోలీసు ఇబ్బందులు ఏర్పాటు

# సింగరేణిలో అబ్రక దబ్ర

2 లో..

- మాట్లాడినట్టు ప్రకటనలు..
- సర్వ్యులర్లు మాత్రం శూన్యం!
- రిటైర్డ్ కార్మికుల హక్కులపై సింగరేణిలో మళ్లీ మోసం?
- మూడు దశాబ్దాల సేవ.. అయినా జాప్యమే!
- క్వార్టర్ ఖాళీ చేస్తేనే డబ్బులు?
- కార్మికులకు ఒక వైపు నోటీసులు..
- మరో వైపు హామీలుమాటలతో కాలయాపన..
- కార్మికుల నమ్మకంపై డెర్బిటైర్డ్ కార్మికుల ఆవేదన
- సర్క్యులర్లే ప్రమాణంఇకపై పోరాటం తప్పదా?....

గోదావరిఖని ,ప్రభాతవార్త: ....



# వైద్యులు సమయపాలన పాటించాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

గోదావరిఖని ,ప్రభాతవార్త:

16లో...



# సింగరేణిలో 'అబ్రక దబ్ర'

*గోదావరిఖని ,ప్రభాతవార్త: ....*

సింగరేణి కాలరీస్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి కార్మిక వర్గాల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. యాజమాన్యంతో“మాట్లాడి ఒప్పించాం” అంటూ కొన్ని సంఘాలు వరుసగా ప్రకటనలు విడుదల చేస్తున్నప్పటికీ, వాటిని ధృవీకరించే అధికారిక సర్క్యులర్లు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ఈ పరిస్థితిని కార్మికులు 'అబ్రక దబ్ర'గా అభివర్ణిస్తున్నారు. మాటలతో కాలం గడిపి, చివరకు కార్మికులను మళ్లీ మోసం చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి....రిటైర్డ్ కార్మికుల హక్కులపై మళ్లీ మోసమా?...సింగరేణిలో 30 ఏళ్లకు పైగా పనిచేసి రిటైర్ అయిన కార్మికులకు లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లింపులు ఒక హక్కు. కానీ ఆ హక్కే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ప్రతి ఏడాది ఈ చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండగా, ఈసారి పరిస్థితి మరింత తీవ్రంగా ఉందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.“మాట్లాడి ఒప్పించాం” అనే ప్రకటనలు తప్ప, రిటైర్డ్ కార్మికులకు డబ్బులు అందేలా చేసిన స్పష్టమైన ఉత్తర్వులు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.....మూడు దశాబ్దాల సేవ..అయినా జాప్యమే!..భూగర్భ గనుల్లో ప్రాణాలను పణంగా పెట్టి, కుటుంబాలను పక్కనబెట్టి పనిచేసిన కార్మికులు రిటైర్మెంట్ తర్వాత కనీస భద్రత కోరుతున్నారు. కానీ సింగరేణిలో వారికి ప్రతిసారీ ఎదురు చూపులే మిగులుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.మూడు దశాబ్దాల పాటు సంస్థకు సేవలందించిన కార్మికుల పట్ల యాజమాన్యం చూపాల్సిన గౌరవం మాటల్లో మాత్రమే మిగిలిపోతోందని, ఆచరణలో మాత్రం జాప్యం

క్వార్టర్ ఖాళీ చేస్తేనే డబ్బులా?..

.ఈ ఏడాది రిటైర్డ్ కార్మికుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైన అంశం!!

క్వార్టర్ ఖాళీ చేయాలనే నిబంధన. లాభాల వాటా, దీపావళి బోనస్ పొందాలంటే ముందుగా క్వార్టర్ విడిచిపెట్టాలనే షరతు విధించాలనే యాజమాన్య ఆలోచన కార్మికుల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది.దీనిపై“మాట్లాడి నిబంధన రద్దు చేయించాం” అంటూ కొన్ని సంఘాలు ప్రకటనలు చేసినా, ఆ రద్దును స్పష్టం చేసే సర్క్యులర్ మాత్రం ఇప్పటికీ వెలువడలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్క్యులర్ లేకుండా మాటలతో సరిపెట్టడమేనా అన్న ప్రశ్న కార్మికులను కలవరపెడుతోంది....కార్మికులకు ఒక వైపు నోటీసులు.. మరో వైపు హామీలు....రిటైర్డ్ కార్మికులకే కాదు, విధుల్లో ఉన్న కార్మికుల పరిస్థితి కూడా అంతే ఆందోళనకరంగా మారింది. మెడికల్ బోర్డు కొనసాగింపు, 16/20 మస్టర్ల కౌన్సిలింగ్ రద్దు, 150 మస్టర్లు లేకపోతే డిస్మిస్, ఇంక్రిమెంట్ల కటింగ్ వంటి అంశాలపై కార్మికులకు వరుసగా లేఖలు వస్తున్నాయి.ఒక వైపు ఈ నోటీసులు భయపెడుతుంటే, మరో వైపు “మాట్లాడి పరిష్కారం తీసుకొస్తాం” అంటూ హామీలు వినిపిస్తున్నాయి. కానీ ఆ హామీలను అమలు చేసే రాతపూర్వక ఉత్తర్వులు మాత్రం కనిపించడం లేదని కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

రిటైర్డ్ కార్మికుల ఆవేదన

రిటైర్మెంట్ అనంతరం పెరిగిన వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలు రిటైర్డ్ కార్మికులను ఆర్థిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. అలాంటి సమయంలో రావాల్సిన లాభాల వాటా, బోనస్ ఆలస్యం కావడం వారి జీవితాలను మరింత కష్టతరం చేస్తోందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి.“సింగరేణి ఎదుగుదలకు మా శ్రమే పునాది. కానీ రిటైర్ అయిన తర్వాత మాకు ఎదురుచూపులే మిగిలాయి” అని రిటైర్డ్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సర్క్యులర్లే ప్రమాణం.......

కార్మికుల దృష్టిలో ఒక విషయం స్పష్టం!!

మాటలు కాదు, సర్క్యులర్లే ప్రమాణం. యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించామని చెప్పే ప్రతి అంశంపై స్పష్టమైన సర్క్యులర్లు వెలువడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని వారు అంటున్నారు.లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లింపులు, క్వార్టర్ నిబంధన రద్దు, కార్మికులకు నష్టం కలిగించే ఉత్తర్వుల ఉపసంహర!!ణఇవన్నీ రాతపూర్వకంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.....ఇకపై పోరాటం తప్పదా?...సర్క్యులర్లు లేకుండా మాటలతోనే సమస్యలను నెట్టుకొస్తే, ఇకపై పోరాటం తప్పదన్న స్వరం కార్మిక వర్గాల్లో బలపడుతోంది. సింగరేణి చరిత్రలో కార్మిక హక్కుల కోసం జరిగిన ఉద్యమాలను గుర్తు చేస్తూ, అవసరమైతే మళ్లీ అదే బాట పట్టాల్సి వస్తుందని సంఘాలు హెచ్చరిస్తున్నాయి.మొత్తంగా చూస్తే, సింగరేణిలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి ఒక కీలక ప్రశ్నను ముందుంచుతోంది!!మాటలతోనే కార్మికుల సమస్యలు తీరుతాయా? లేక సర్క్యులర్లతోనే నిజమైన న్యాయం జరుగుతుందా?”ఈ ప్రశ్నకు సమాధానం యాజమాన్యం, గెలిచిన సంఘాల చర్యలపైనే ఆధారపడి ఉందని కార్మిక వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# పెరిగిన మహిళా నేరాలు

## సవాల్ గా మారిన సైబర్ నేరాలు

## ఉమ్మడి జిల్లా వార్షిక నేర నివేదిక

*కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:*

శాంతి భద్రతలను నిరంతరం పర్యవేక్షి ంచే పోలీస్ శాఖ పనితీరు రోజురోజుకు వెనుకబడుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెరిగిన నేరాలను కట్టడి చేయలేక ఆదాయ రాబడి మార్గాలను మాత్రమే లక్ష్యంగా ముందుకు సాగుతూ పనిచేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.నాలుగు గోడల మధ్యలో కూర్చొని సాంకేతిక పరిజ్ఞానం పేరిట కాలయాపన చేయడం తప్ప కేసులు పరిష్కారంలో చొరవ చూపెట్టడం లేదని 2025 నేర వార్షిక నివేదిక చూస్తే అర్థమవుతుందనే చెప్పుకోవచ్చు..ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో కరీంనగర్,రామగుండం కమిషనరేట్లతోపాటు రాజన్న సిరిసిల్ల,జగిత్యాల జిల్లాలు ఉన్నాయి.ఉమ్మడి జిల్లా పరిధిలోని పోలీస్ శాఖ పనితీరు చూస్తే వాస్తవాలను చూపెట్టడంలో ఒకరికి మించి మరొకరు పోటీపడినట్లు తెలుస్తుంది. ఎప్పటిలాగే ప్రతి ఏడు గత ఏడాది కంటే నేరాలు తగ్గాయని పనితీరు పెరిగిందని గొప్పగా చెప్పుకునే పోలీసులు ఈసారి కూడా అదే చేశారనే ఆరోపణలు లేకపోలేదు.సాధారణ నేరాలను పరిగణలోకి తీసుకోకుండా పనిచేసిన తీరును మాత్రమే చూపించుకునే ప్రయత్నం చేశారనే చర్చ కొనసాగుతుంది..గడిచిన ఏడాది ఉమ్మడి జిల్లా పరిధిలో నేర వార్షిక నివేదికపై ప్రభాతవార్త కథనం....

**పెరిగిన మహిళ నేరాలు:**

ఉమ్మడి జిల్లా పరిధిలో మహిళలపై జరిగిన నేరాల తీరును పరిశీలిస్తే కొంత ఆందోళనకరంగా మారింది. మహిళల ఆత్మహత్యలు, మిస్సింగ్ కేసులు, అత్యాచారాలు ఉమ్మడి జిల్లా పరిధిలో విపరీతంగా పెరిగాయనే నివేదికలు చూస్తే అర్థం చేసుకోవచ్చు.మిస్సింగ్ కేసులలో కొంత పురోగతి ఉన్నప్పటికీ మహిళా నేరాల నియంత్రించడంలో పోలీసులు పూర్తిగా వెనుకబడ్డారనే వార్తలు వినిపిస్తున్నాయి. కొత్తగా వచ్చిన భరోసా సెంటర్లలో నిరాశ్రయులైన మహిళలకు ఆశ్రయం కల్పించడం తప్ప నేర నియంత్రణ కోసం చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.బాధిత మహిళల కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ తో మహిళా నేరాలను చూపలేకపోయారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మహిళా నేరాలు ఐదు శాతం తగ్గినట్లు చూపిస్తే రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల మినహా పెద్దపల్లి జిల్లాలో పెరిగాయి. సిరిసిల్ల జిల్లాలో మహిళల పై జరిగే నేరాల్లో ఫోక్సో కేసులు పెరగడం ఆందోళన కలిగించే విషయమే. సవాల్ గా మారిన సైబర్ నేరాలు: సాంకేతిక పరిజ్ఞానం పెరిగే కొలది కొత్త పుంతలు తొక్కుతున్న నేర ప్రవృత్తి కూడా పోలీస్ శాఖకు సవాల్ విసిరితోనే ఉందనే చెప్పుకోవచ్చు. ఈ విషయంలో పోలీసులు సైబర్ నేరాల నియంత్రణలో పూర్తిగా వెనుకబడ్డారనే విమర్శలు వినిపిస్తున్నాయి.క్రిప్టో కరెన్సీ పేరిట కోట్ల అధిరూపాయలు దేశాలు దాటిపోయిన బాధితులు ఫిర్యాదులు చేసిన లొసుగుల కారణంగా కేసులు నమోదు కావడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అడపాదడపా కేసులు నమోదైనప్పటికీ బాధితులకు న్యాయం చేయలేకపోతున్నారు. ఇవి కాకుండా ఏపీకే ఫైల్స్ పేరిట లింకులు పంపి జనాల ఖాతాలు ఖాళీ చేస్తున్న వాటిపై పోలీస్ శాఖ దృష్టి సారించడం లేదనే చర్చ కొనసాగుతుంది.కోట్లాది రూపాయల జనం సొమ్ము సైబర్ నేరస్తులు అలవోకగా ఎత్తుకెళ్తున్నారు. కరీంనగర్ రామగుండం కమిషనరేట్లలో సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసి కొంత పురోగతి సాధించారు.

**ఆదాయ మార్గాలే ఆయువు పట్టు:**

నేర నియంత్రణలో గతంతో పోలిస్తే నేరాలు తగ్గాయని బహిరంగంగా ప్రకటిస్తున్న పోలీస్ శాఖ అదే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడు జనాభా పెరిగింది వాహనాలు పెరిగాయి నేరాలు పెరిగాయని నిజాయితీగా చెప్పలేకపోవడం విడ్డూరంగా కనిపించక మానదు. జనాభా పెరుగుతున్న కొలది జనాల అవసరాలు పెరిగి నేరాలు కూడా పెరుగుతుంటాయనన్నది సాధారణ విషయం. కానీ ఇవేమీ చెప్పకుండా గత ఏడు తో పోలిస్తే నేరాలు తగ్గాయని చెప్పి చేతులు దులుపుకోవడం పోలీస్ శాఖకు సర్వసాధారణమైపోయిందనే విమర్శలు లేకపోలేదు.ఇక ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ మార్గంగా ప్రజల జేబులు ఎప్పటిలాగే ఈ ఏడు కూడా చలాన్లతో కొల్లగొట్టిందనే చర్చ కొనసాగుతుంది.ఉమ్మడి జిల్లా పరిధిలోని రెండు కమిషనరేట్ లతోపాటు రెండు జిల్లా కేంద్రాల పోలీస్ శాఖలు ఈ చలాన్లు స్పీడ్ గన్ పేరిట 25 కోట్లకు పైగా జరిమానాలు విధించారు. ఇవి కాకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పేరిట 30 వేలకు పైగా కేసులు నమోదు చేశారు.కరీంనగర్ కమిషనరేట్ లో 3.8 లక్షలు ఈ చలాన్లు 17,491 లేజర్ గన్ కేసులు నమోదు కాగా రామగుండం కమిషనరేట్ లో ఈ చలానా కేసులు నమోదు చేసి 13 కోట్లు జరిమానాల రూపంలో విధించినట్లు సమాచారం.

**మత్తులో యువత:**

ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రతి ఏటా మాదకద్రవ్య వినియోగం రోజురోజుకు పెరిగిపోతున్న ... పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు.మైనర్ బాలురు మొదలుకొని యువత మొత్తం గంజాయి మత్తులో వీర విహారం చేస్తున్నట్లు సమాచారం..పల్లెల్లోకి సైతం అడుగుపెట్టిన గంజాయి సంస్కృతిని పోలీసులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇవే కాకుండా సాధారణ నేరాలు, ఆస్తి తగాదాలు,రోడ్డు ప్రమాదాలు గణనీయంగా పెరుగుతూ వస్తున్నాయి. పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్న పెరుగుతున్న నేరాలను కట్టడి చేయడంలో అవగాహన లోపం ఒక కారణమైతే పని భారం కూడా పోలీసులకు గుదిబండగా మారిందనే వాదనలు వినిపిస్తున్నాయి.దొంగతనాల నియంత్రణలో సీసీ కెమెరాల ద్వారా పరిష్కారం అవుతున్నప్పటికీ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పేరిట సిబ్బంది కుర్చీలకు అతుక్కుపోవడం కూడా పోలీస్ శాఖ పనితీరు వెనుకబడటానికి కారణంగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.ఏది ఏమైనప్పటికీ నేర నియంత్రణలో పోలీస్ శాఖ పనితీరులో వేగం పెంచి కట్టడి చేయకపోతే ఎప్పటిలాగే కొత్త ఏడాదిలో కూడా పెను సవాళ్లను ఎదుర్కోక తప్పదనీ ప్రజలు చర్చించుకుంటున్నారు...

# కొండగట్టులో పవన్ కళ్యాణ్ పర్యటనకు భారీ బందోబస్తు !!!!

## పరిశీలన జరిపిన ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్, ఎస్పీ

*మల్యాల, ప్రభాతవార్త*

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం కు ఈనెల 3 న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాక సందర్భంగా బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు, ఈ సందర్భంగా, పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లను , భక్తులకు ఇబ్బందులు కలవకుండా, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, పార్కింగ్ ఏరియా, హెలిప్యాడ్, ప్రాంతాలను పరిశీలించి రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో గట్టి పోలీసు ఇబ్బందులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు, పర్యటన ఏర్పాట్ల ను ఆయా శాఖల ఆధ్వర్యంలో సమర్థవంతంగా ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు, అంతేకాకుండా పవన్ కళ్యాణ్ వచ్చే మార్గం, అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రాంతం ను కూడా వారు పరిశీలించి గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు, గదుల నిర్మాణ సంబంధించిన మ్యాప్ తో పాటు ప్రోగ్రాం రూట్ మ్యాప్ పై సంబంధిత అధికారులతో చర్చించారు, బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడ నిరక్ష ్యంల వహించకుండా , కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి వారు పర్యటనకు సంబంధించిన ప్రాంతాలను రూట్ మ్యాప్ లను పరిశీలించి ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో చర్చించారు, కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఈ వో ,శ్రీకాంత్ రావు, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల డిఎస్పి రఘు చందర్, మల్యాల సిఐ నీలం రవి, మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ , ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్, నేరెళ్ల సతీష్ రెడ్డి పాల్గొన్నారు చీ

# నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు

## 2025 కు వీడ్కోలు

## నేడు న్యూ ఇయర్ వేడుకల నిర్వహణ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

నూతన సంవత్సరం 2026 కు ప్రజలు స్వాగతం పలికారు. 2025 డిసెంబర్ 31 అర్ధరాత్రి ప్రజలు పాత సంవత్సరానికి గుడ్ బై చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. బాణాసంచా కాల్చారు. సంబరాలు చేసుకున్నారు. న్యూ ఇయర్ డేను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. నూతన సంవత్సర వేడుకల సంస్కృతికి కొలమానం వార్షిక క్యాలెండర్లు. క్రీస్తుపూర్వం 45వ సంవత్సరంలో జూలియస్ సీజర్ జూలియన్ క్యాలెండర్ను ప్రవేశపెట్టారు. ఈ క్యాలెండర్ సూర్యుని చుట్టూ భూమి తిరగడానికి పట్టే సమయం ఆధారంగా రూపొందించారు. క్యాలెండర్ ను ప్రవేశపెట్టినపుడు సంవత్సరాన్ని మొదలుపెట్టే రోజును సీజర్ ఎంచుకోవాల్సి వచ్చింది. రోమన్లకు జనవరి నెల ప్రముఖమైనది. దేవత జనస్ పేరిట ఏర్పడిన నెల జనవరి. రోమన్లు ఆరాధించే జనస్ కు రెండు తలలు ఉంటాయి. ప్రారంబాల దేవతని కూడా అంటారు. ఈ నేపథ్యంలోనే రోమన్లు జనవరి నెలలో ఎంచుకున్నారు. ఐదవ శతాబ్దంలో రోమన్ల సామ్రాజ్యం పతనమై క్రైస్తవ అధికారం వచ్చింది. క్రైస్తవ దేశాలు ఎక్కువ శాతం మార్చి 25న కొత్త సంవత్సరము జరుపుకోవాలని అనుకున్నారు. కానీ పోప్ 13వ గ్రేగోరి 16వ శతాబ్దంలో గ్రెగోరియన్ క్యాలెండర్ను ప్రవేశపెట్టారు. 1752లో దేశ పార్లమెంటు ఒక చట్టం తెచ్చింది. ఐరోపాతో పాటుగా ఇంగ్లాండ్ కూడా కొత్త సంవత్సరాన్ని జనవరి ఒకటవ తేదీన జరుపుకునేటట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఎన్నో దేశాలు గ్రెగోరియన్ క్యాలెండర్ను ఉపయోగిస్తున్నారు. అందుకే ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ రాత్రి సంబరాలు ప్రారంభించి జనవరి ఒకటికి స్వాగతం పలుకుతారు. నేడు నూతన సంవత్సర వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వము ఆప్షనల్ హాలిడే మాత్రమే ప్రకటించింది. పబ్లిక్ హాలిడే ఇవ్వలేదు. ఈ నేపద్యంలో విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తాయి. ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో నేడు కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకల సంబరాలను జరుపుకొనున్నారు. పలు రకాల కార్యక్రమాలను నిర్వహించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు నూతన సంవత్సర ప్రాధాన్యతను తెలియజేయనున్నారు. తెలుగు సంవత్సరాది ఉగాదితో ప్రారంభం కాగా ఆంగ్ల సంవత్సరము జనవరి 1వ తేదీన ప్రారంభమవుతుంది. ఇది ఇలా ఉండగా నూతన సంవత్సర వేడుకల్లో హద్దు మీరితే చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ సిద్ధమైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూస్తున్నారు. బుధవారం రాత్రి పకడ్బందీ చర్యలకు ప్రణాళికల రూపొందించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నిచోట్ల సాయంత్రం 6 గంటల నుంచి తనిఖీలు ప్రారంభించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగకుండా పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రజలు భయాందోళనకు గురయ్యే విధంగా బాణాసంచా కాల్చటము డీజేలు ఏర్పాటు చేయటము నిషేధించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే యజమానులపై కేసులు నమోదు చేస్తున్నారు. రహదారులపై కేక్ కట్ చేయకుండా చర్యలు తీసుకున్నారు. ఆంక్షలు అతిక్రమించకుండా చర్యలు చేపట్టారు. గాలిపటాలు ఎగరేసేందుకు

# ఐఎన్‌టియుసి విమర్శించే నైతిక హక్కు మిర్యాల రాజిరెడ్డికి లేదు

## సింగరేణి ఆర్జీ 3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

రామగిరి, ప్రభాతవార్త:

ఐఎన్‌టియుసి విమర్శించే నైతిక హక్కు టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డికి లేదని యూనియన్ ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీ శ్రీపాద భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌టియుసి ఆర్జీ 3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడారు. మిర్యాల రాజిరెడ్డి మాట్లాడిన తీరు దయ్యాల వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు. గత పది సంవత్సర కాలంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వీళ్ళకు వీళ్ల తన్నుకుని యూనియన్ నడపడం చేతకాక కవితను టిబిజికెఎస్ అధ్యక్షురాలు చేసి సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని ప్రవేశపెట్టింది మిరియాల రాజిరెడ్డి కాదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హాయంలో ప్రభుత్వ రంగ సంస్థల నుండి రావాల్సిన బకాయిల గురించి ఏనాడు మాట్లాడని టీబీజీకేఎస్ నాయకులు ఈరోజు సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగింది అనడం విడ్డూరంగా ఉందని, సింగరేణి సంస్థను సర్వ నాశనం చేసింది టీబీజీకేఎస్ కాదా, గతంలో టీబీజీకేఎస్ చేసిన తప్పుదాలతో సింగరేణి మనుగడ కష్టంగా మారిందని, సి ఎస్ ఆర్ నిధులను సిరిసిల్ల, సిద్దిపేట, జద్చర్లకు, జగిత్యాలకు తీసుకెళ్లినప్పుడు టీబీజీకేఎస్ ఏం చేసిందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికలలో కనీసం పోటీ చేయని టీబీజీకేఎస్ కు ఐఎన్‌టియుసిని విమర్శించే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి నాయకులు సెంట్రల్ సెక్రటరీ ఎల్లంకి రామారావు, రెసిడెన్షియల్ కమిటీ సభ్యుడు బుద్దె సదానందం, ఎఎల్‌పి ఫిట్ సెక్రెటరీ మండల కొమురయ్య, ఒసిపి2 ఫిట్ సెక్రటరీ రారామిండ్ల మనోహర్, దోమకొండ మంగయ్య, సర్వనాయక్, సదానందం, దేవేందర్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి సరఫరా నిందితులకు జైలు శిక్ష,జరిమానా

### మత్తు పదార్థాల సరఫరా,విక్రయదారులపై కఠిన చర్యలు :ఎస్పి అశోక్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సరఫరా మరియు విక్రయం లో పాల్గొన్న ముగ్గురు నిదితులకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు ఒక్కొక్కరికి 15 వేల రూపాయల జరిమానా విధిస్తూ జగిత్యాల మొదటి సెషన్స్ న్యాయమూర్తి నారాయణ బుధవారం తీర్పు విలువరించారు. గత సంవత్సరం ఫిబ్రవరిలో గంజాయి సరఫరా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో అప్పటి ఎస్సై సతీష్ తన సిబ్బందితో కలిసి మండలంలోని చిల్వాకోడూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండడంతో వారిని ఆపి తనిఖీ చేసే ప్రయత్నం చేయగా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న 13 కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేశారు. సాక్షదారాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరం నిరూపితమవటంతో నిందితులు మారంపల్లి లక్ష్మణ్, దొమ్మాటి కార్తిక్, మల్యాల అజయ్ లకు కారాగార శిక్షతోపాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాల పెంపకం, సరఫరా, విక్రయం వంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని యువత చెడు అల్లవాట్లకు అక్రమ వ్యాపారాలకు దూరంగా ఉండి సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు.నిందితులకు శిక్షపడేలా కృషిచేసిన ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి,ఎస్.ఐ సతీష్ ,పి.పి. కే. మల్లేశం గౌడ్ ,సి ఎం ఎస్ ఎస్సై ఎస్. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ ,సి ఎం ఎస్ కానిస్టేబుల్ రాజు నాయక్,కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# మహిళపై అత్యాచారం

### -గర్భం దాల్చిన మహిళ

### -అబార్షన్ చేయించిన కుటుంబ సభ్యులు

చందుర్తి ప్రభాతవార్త :

మానసిక పరిస్థితి సరిగా లేని ఓ వివాహితను ఐదు కామాంధులు లోబర్చుకుని అత్యాచారంకు పాల్పడగా సదరు మహిళా గర్భం దాల్చాగా కుటుంబ సభ్యులు అబార్షన్ చేయించిన సంఘటన చందుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది, వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన మానసిక స్థితి బాగాలేని వివాహితను భర్త దూరంగా ఉండడంతో ఇది గమనించిన కొందరు కామాంధులు మహిళపై కన్నేశారు. సదరు మహిళ వ్యవసాయ పనులకు వెళ్లినప్పుడు మహిళను లో మార్చుకొని క్షేత్రం వద్దనే అత్యాచారానికి ఒడి కట్టారు. దీంతో సదర మహిళా గర్భం దాల్చింది. వ్యవసాయ పనులకు వెళ్లిన మహిళ అక్కడ పనులు చేస్తుండగా కడుపునొప్పితో పాటు వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. దీంతో ఆ మహిళ గర్భవతిని తేలడంతో ఒక్కసారిగా అవ్వకయ్యారు. మహిళను కుటుంబ సభ్యులు నిలదీయగా ఒకరిద్దరి పేరు చెప్పగా, సెల్ ఫోన్ లోని నెంబర్ల ఆధారంగా ఎవరెవరు అనేది ఆరా తీశారు. అత్యాచారం పాల్పడిన కామందులను నిలదీయడంతో ఆస్పత్రిలో ఖర్చులు భరిస్తామని ఒప్పుకున్నట్లు తెలిసింది. మహిళకు అబార్షన్ చేయించడంతో రక్తస్రావం జరిగిందని తెలిసింది. ప్రస్తుతం వివాహిత ఆసుపత్రి నుండి తల్లి గారి ఊరైన మేడిపల్లి మండలానికి వెళ్లినట్లు సమాచారం. ఈ సంఘటన మండలంలో చర్చనీయంగా మారింది, మహిళపై అత్యాచారం చేసిన దుండగులను శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ముళ్ల పొదలు, పిచ్చి మొక్కల తొలగింపు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో సర్పంచ్ మంతెన చంటి తొలగింపజేయించారు. గ్రామ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, భక్తులు సులభంగా ఆలయానికి చేరుకునేలా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ చర్యతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కొత్తూరు వాణి మోహన్ పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ముందస్తుగా న్యూ ఇయర్ వేడుకలు

రామగిరి, ప్రభాతవార్త:




కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్ పోర్ట్ హై స్కూల్, సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలల్లో ముందస్తుగా న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపల్ బర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. చిన్నారులు అందరూ సంప్రదాయ దుస్తుల్లో వచ్చి తమ ఆట, పాటలు, నృత్యాలతో 2025 సంవత్సరంలో జరిగిన మధుర స్మృతులను తలచుకుంటూ, పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ, 2026 నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలికారు.

# నేరాలు-దారుణాలు

## బురదలో పడి రైతు మృత్యువాత

### -కొండాపూర్‌లో విషాదం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనంపై వరినారును సంచులలో తరలిస్తుండగా ప్రమాదవశాత్తు పంట పొలంలో పడిపోయి అక్కడికక్కడే రైతు మృతిచెందిన ఘటన మండలంలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నేవూరి దేవయ్య (68) అనే రైతు తనకు భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో తన పొలంలో వరినాట్లు వేసేందుకు వరినారును సంచులలో నింపుకోని తన ద్విచక్ర వాహనంపై మరోచోటుకు తరలిస్తున్నాడు. ఇదే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి పంట పొలంలోకి దూసుకువెళ్లింది. దీంతో దేవయ్య పొలంలో కూరుకుపోగా పైనుండి నారుసంచులు, ద్విచక్ర వాహనం పడిపోయింది. ఎటులేవలేక ఊపిరిడకపోవడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. అటుగా వెళ్లిన స్థానికులు చూసి చుట్టూ పక్కల వారికి సమాచారం అందించగా అక్కడి వెళ్లి చూసేసరికి అప్పటికే విగతజీవిగా మారాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య అనసూయ, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆనారోగ్యంతో యువకుడి మృతి

### చందాలతో అంత్యక్రియలు

### కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



పచ్చకామెర్లు, లివర్ సమస్యతో బాధపడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని మామిడిపల్లిలో చోటుచేసుకుంది. గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బూర్గుల సత్తవ్వ, దేవరావు దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. వీరిది రెక్కాడితే గాని డొక్కాడని కూలీ కుటుంబం. కాగా వీరి చిన్న కుమారుడైన బూర్గుల నరేందర్ (28) వేములవాడలోని ఓ ప్రైవేటు దవాఖానలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని సాకుతున్నాడు. ఇదే సమయంలో ఆరు నెలల క్రితం తను ఆనారోగ్యానికి గురి కాగా గ్రామస్తులు. దాతల నుండి చందాలను పోగు చేసి కరీంనగర్‌లోని ఓ దవాఖనలో చికిత్స చేయించారు. మరింత మెరుగైన వైద్యం చేయించడానికి చేతులో చిల్లిగవ్వ లేకపోవడం, కనీసం మందులు కొనుగోలు చేసేందుకు సైతం డబ్బులు లేకపోవడంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఇదే క్రమంలో ఆరోగ్య పరిస్థితి రోజు రోజుకు క్షీణించడంతో మంగళవారం అర్ధరాత్రి సమయన తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందాడు. దీంతో కట్టుకున్న వారితో పాటు కన్నవారిని వృద్ధాప్యంలో కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్నకొడుకే మృతిచెందడంతో ఆ కుటుంబంలో రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య శ్యామల, కూతురు ఆరాధ్య(6) ఉన్నారు. ఈక్రమంలో గ్రామస్తులతో పాటు దాతలు ముందుకు వచ్చి చందాలు పోగుచేసి యువకుడి అంత్యక్రియలను నిర్వహించారు. కాగా బాధిత కుటుంబాన్ని సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు పరామర్శించి తమవంతు సాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదుకోవాలని బంధువులు, స్థానికులు కోరారు.

## బస్సు ఢీ కొని సైకిలిస్ట్‌కు తీవ్ర గాయాలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వద్ద బుధవారం వేకువ జామున రోడ్డు ప్రమాదం జరిగింది. కొత్తపెల్లి రెడ్డి కాలనీ సమీపంలో డివైడర్ మధ్య నుండి సైకిల్ లిస్టు రోడ్డు దాటుతుండగా కరీంనగర్ వైపు వెళ్తున్న హుజురాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఎల్ఎండి పోలీస్ స్టేషన్ బ్లూ కోర్ట్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన సైకిస్ట్ ను హెచ్చెఆర్ టోల్ గేట్ అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. సైకిల్ లిస్ట్ పరిస్థితి సీరియస్గా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. సైకిల్ లిస్ట్ వివరాలు తెలియ రాలేదు.

## ఎన్నికలలో గెలిచిన ఓడినా ప్రజా పక్షం లో ఏప్పుడు ముందుంటాం

**మాజి మంత్రి జీవన్ రెడ్డి**

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని తాల్ల ధర్మారం గ్రామం లో ఆరగుండాల ప్రాజెక్టు ను బీర్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజి మంత్రి జీవన్ రెడ్డి సందర్శించారు.తాళ్ల ధర్మారం గ్రామానికి వరప్రదాయిని అయినా అరగుండాల ప్రాజెక్ట్ తూము చెడిపోవడం తో మాజి మంత్రి జీవన్ రెడ్డి ద్రుష్టి కి తీసుకుపోవడం తో వెంటనే స్పందించిన జీవన్ రెడ్డి తూము మరమ్మతులకు 78 వేలు మరియు అరగుండాల కాలువ షిల్టు పేరుకపోయినా మట్టి ని తీయడానికి 2 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీ మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారం తో కలెక్టర్ ద్వార ఇప్పించిన మాజి మంత్రివర్యులు జీవన్ రెడ్డి గారికి తాళ్లధర్మారం గ్రామ యావత్ రైతంగం తరుపున ధన్యవాదములు తెలిపారు.జీవన్ రెడ్డి తో పాటు మండల నాయకులు సుభాష్ యాదవ్,సింగిల్ విండో అధ్యక్షులు నవీన్ రావ్ సర్పంచ్ లు శ్రీనివాస్ ,లక్ష్మ న్, శేఖర్ మాజి యం పి పి మసర్తి రమేష్, జితేందర్ యాదవ్ మాజి మండల ఉపాఅధ్యక్షులు లక్ష్మన్ రావ్ మల్లారెడ్డి మార్కేట్ కమిటి డైరక్టర్ జోగిరెడ్డి , మాజీ జడ్పిటిసి ముక్క శెంకర్,యువజన నాయకులు మల్లారెడ్డి, వీరేష్, అడేపు తిరుపతి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు పై సర్పంచ్ ప్రత్యేక చొరవ

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామ నూతన సర్పంచ్ అలువాల శంకర్ గ్రామంలో వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి బుధవారం రోజున గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి అవసరమైన చోట వీధి దీపాలను దగ్గర ఉండి ఏర్పాటు చేయించారు. గ్రామస్తులు తమ వీధిలో ఏదైనా విద్యుత్ స్తంభానికి కొత్త విద్యుత్ దీపాలు అవసరం ఉన్నట్లుగా గుర్తిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ శంకర్ కోరుతున్నారు. గ్రామంలోని ప్రధాన దారులు, ప్రమాదకర క్రాసింగ్ ల వద్ద వీధి దీపాల లోపం ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అంటున్నాడు. తాను గ్రామ సేవ చేయటానికి 24గంటలు అందుబాటులో ఉంటానని అంటున్నారు. ఒక సర్పంచ్ ఫీల్డ్ లో ఉంటూ గ్రామంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను గురించి ఆరా తీయడం, వెంటనే ఏర్పాటు చెయ్యడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి జ్యోతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ప్రజాప్రతినిధులు ప్రజాసేవలో ముందుండాలి

చందుర్తి ప్రభాతవార్త



ఇటీవల జరిగిన సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు ప్రజాసేవలో ముందుండాలని ముదిరాజ్ సంఘం వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి తుపాకుల రవి అన్నారు, గెలుపొందిన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు, రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి, సహకార సంఘం ఎన్నికల్లో కూడా ముదిరాజ్ సంఘ సభ్యులు సత్తా చాటాలన్నారు, ముదిరాజ్ ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాలన్నారు,

## రూ. 18.20 లక్షల విలువైన 91 మొబైల్ ఫోన్ల రికవరీ

**బాధితులకు అందజేసిన సీపీ గౌష్ ఆలం**

**ఏడాదిలో 2,056 ఫోన్ల అప్పగింత**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను వెలికితీయడంలో సిఈఐఆర్ పోర్టల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ బాధితులకు ఊరట కలిగిస్తున్నారు. బుధవారం రూరల్ పోలీసులు రికవరీ చేసిన 18 లక్షల విలువ చేసే ఫోన్లను బాధితులకు అందజేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొని, సుమారు 18 లక్షల 20 వేల రూపాయల విలువ గల 91 రికవరీ మొబైల్ ఫోన్లను బాధితులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. ఫోన్లను ట్రేస్ చేయడంలో అద్భుత ప్రతిభ కనబరిచిన రూరల్ పోలీస్ స్టేషన్ టెక్నికల్ టీమ్ సభ్యులు కానిస్టేబుళ్ళు విశ్వతేజ, రాంసాయి, కీర్తనలను ప్రత్యేకంగా అభినందించారు. వీరి కృషిని గుర్తించి వారికి త్వరలోనే రివార్డులు అందజేయాలని అధికారులకు సూచించారు. అనంతరం సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కరీంనగర్ కమిషనరేట్ సాధించిన పురోగతిని సీపీ వివరించారు. ఈ ఏడాది సెల్ ఫోన్ లకు సంబంధించి మొత్తం ఫిర్యాదులు 6,700 రాగ 3939 రికవరీ అయ్యాయి.వీటిలో బాధితులకు అప్పగించినవి 2,056 అని తెలిపారు. రికవరీ ప్రక్రియలో 1,883 ఉన్నాయని వాటిని కూడా త్వరలో బాధితులకు అందేలా చేస్తామన్నారు. స్టేషన్ల వారీగా రికవరీలలో మానకొండూర్ (75!!), కరీంనగర్ రూరల్ (73!!) అత్యుత్తమ ఫలితాలు సాధించగా, చొప్పదండి, ఇల్లందకుంట, రామడుగు స్టేషన్లు 70!! రికవరీతో మెరుగ్గా నిలిచాయి. కరీంనగర్ వన్ టౌన్ అత్యధికంగా 1,011 ఫోన్లను గుర్తించి రికార్డు సృష్టించింది. ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు నరేష్, లక్ష్మా రెడ్డి , ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సేవా పథకాలకు ఎంపికైన కమిషనరేట్ పోలీసులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే శౌర్య, మహోన్నత, ఉత్తమ, కఠిన సేవ, సేవా పతకాలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ, అంకితభావంతో సేవలందించిన అధికారులకు పథకాలు వరించాయి. పతకాలు పొందిన వారిలో అడిషనల్ డీసీపీలు భీమ్ రావు , వెంకటరమణ లు తెలంగాణ పోలీస్ మహోన్నత సేవా పతకానికి ఎంపికయ్యారు. ఎస్సైలు సయ్యద్ అన్వర్, శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ చుక్కారెడ్డి ఉత్తమ సేవా పథకానికి, ఇన్స్పెక్టర్లు టీ కరుణాకర్, వి శ్రీనివాస్ సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఏఎస్ఐలు ఖాజా జమలుద్దీన్,సయ్యద్ పాషా,టి. మనోజ్ ,ఆర్. సమ్మయ్య,ఎన్. దామోదర చారి, గోలాడ సదయ్య,ఎండి. అంకుషావలి, హెడ్ కానిస్టేబుళ్లు పి. శ్రీనివాస్ ,పి. చంద్రమోళి,పి. శ్రీరాములు,బి. అంజయ్య,ఇ. తిరుపతి ,సయ్యద్ అలీముద్దీన్ ,ఎండి. ఖాజా అజీముద్దీన్ ,టి. కైలాస్ సింగ్ ,బి. రవీందర్ రెడ్డి, సిహెచ్. ఆంజనేయులు, ఎస్. రాంచందర్,ఎం. మల్లయ్య,ఎండి. సుల్తాన్ సలావుద్దీన్, కానిస్టేబుళ్ల పి. కొమురయ్య,బి. సత్యనారాయణ,జి.అంజయ్య, కె. లింగారెడ్డి కఠిన సేవా పథకాలకు ఎంపిక అయ్యారు. పతకాలు సాధించిన సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డులు వారి వృత్తిపరమైన బాధ్యతను మరింత పెంచుతాయని పేర్కొన్నారు.








## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంత సురేష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయం లో ఇటీవల ఎన్నికైన జగిత్యాల పట్టణ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ ఉప అధ్యక్షులు ముసిపట్ల దేవేందర్ బద్దెనపల్లె మల్లేశం శనిగరపు శ్రీనివాస్ కోశాఖ అధికారి శ్రీధర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కాదర్ల రంజిత్ సంయుక్త కార్యదర్శి బద్దం నారాయణ రెడ్డి గాజుల మహేష్ కార్యవర్గ సభ్యులు నిరేటి గంగాధర్ ఎల్లా క్రాంతి కుమార్ కల్లెడ హరీష్ సామ మహేష్ వాసం రఘు ఎం డి సబీర్ కట్కూరి సంతోష్ దండిగల శ్రీనివాస్ శాలువ కప్పి సన్మానించిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు..ప్రజాస్వామ్యం లో నాల్గవ స్తంభం అయిన మీడియా.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను, ప్రతి పక్ష పార్టీ లు ప్రజల కోసం చేస్తున్న కృషిని ఎల్లవేళలా సమాజానికి చేరవేస్తున్న మీడియా.. బి ఆర్ యస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రెస్ క్లబ్ ఎదురుకుంటున్న సమస్యలకు ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు..ప్రెస్ క్లబ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమం లో అల్లాల ఆనందరావు, వొల్లెం మల్లేశం, దేవేందర్ నాయక్ రాథోడ్,శీలం ప్రవీణ్, గాజుల శ్రీనివాస్, నీలి ప్రతాప్,కోరుకంటి రాము, అనురాధ, గంగిపెల్లి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు..

## జగిత్యాలలో.. దాడిలో వ్యక్తి మృతి

**డబ్బుల విషయంలో గొడవ.. దాడిలో వ్యక్తి మృతి**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..



జగిత్యాల జిల్లా కేంద్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కరీంనగర్ రోడ్డులోని రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట డబ్బుల లావాదేవీలకు సంబంధించిన వివాదం ప్రాణాంతకంగా మారింది. అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి చెల్లించాలని అడిగిన జగిత్యాల శివారు గోవింద పల్లెకు చెందిన కొలగాని అంజయ్య అనే వ్యక్తిపై దాడి జరగడంతో ఆయన మృతి చెందారు. కొలగాని అంజయ్య మరో వ్యక్తికి అప్పుగా కొంత డబ్బు ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే విషయమై బుధవారం రాత్రి రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు అతడిని కలిసి డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటల వాగ్వాదం చోటుచేసుకుంది. ఆగ్రహానికి లోనైన అప్పు తీసుకున్న వ్యక్తి తన కుమారులను అక్కడికి పిలిపించి, అప్పు ఇచ్చిన వ్యక్తిపై దాడికి పాల్పడినట్లు సమాచారం.దాడి తీవ్రతకు బాధితుడు రోడ్డుపై కూలిపోయాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతను తన ద్విచక్ర వాహనంపై హాస్పిటల్ కు వెళ్ళగా అక్కడ చికిత్స మొదలవుతుండగానే మరణించినట్లు డాక్టర్లు ప్రకటించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. దాడికి పాల్పడ్డ వారిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సంఘటనతో నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, స్థానికులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మెట్‌పల్లిలో హనీ ట్రాప్ ముఠా

- రౌడీ షీటర్ నేతృత్వంలో విచ్చలవిడి దందా!
- వీరి ఉచ్చులో పడితే నగ్న వీడియోలు తీసి బ్లాక్ మెయిల్
- ముగ్గురు నిందితుల అరెస్ట్,మరో ముగ్గురు పరారీ
- సిఐ అనిల్ కుమార్



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**

మెట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో విఐపి లు,అమాయక వ్యక్తులను,ముఖ్యంగా ధనవంతులను టార్గెట్ చేస్తూ మహిళలతో వల వేయించి,ఏకాంతంగా ఉన్న సమయంలో నగ్న వీడియోలు తీసి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ఒక ప్రమాదకరమైన హనీ ట్రాప్ ముఠాను పట్టుకున్నట్లు మెట్‌పల్లి సిఐ అనిల్ కుమార్ పేర్కొన్నారు.ఈసందర్భంగా పట్టణంలోని సిఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ అనిల్ కుమార్,ఎస్ఐ కిరణ్ కుమార్ తో కలిసి వివరాలు వెల్లడించారు.వివరాల్లోకి వెళితే..పోలీసుల కథనం ప్రకారం.. మెట్‌పల్లి దుబ్బవాడకు చెందిన కోరుట్ల రాజ్‌కుమార్ అలియాస్ రాజుపై గతంలోనే పలు కేసులు ఉండటంతో పోలీసులు రౌడీ షీట్ ఓపెన్ చేయగా.. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో రాజు, భర్తకు దూరంగా ఉంటున్న బలుమూరి స్వప్న అనే మహిళతో చేతులు కలిపాడు.వీరిద్దరితో పాటు బట్టు రాజశేఖర్,సుంకిటి వినోద్,పులి అరుణ్,మాగని దేవ నర్సయ్యలు ఒక ముఠాగా ఏర్పడ్డారు.పట్టణంలోని హనుమాన్ నగర్ బచ్‌పన్ స్కూల్ సమీపంలో ఒక గదిని అద్దెకు తీసుకున్న ఈ ముఠా, మహిళల పట్ల బలహీనత ఉన్న ధనవంతుల ఫోన్ నంబర్లు సేకరించేవారు. స్వప్న వారితో ఫోన్లో కవ్వించి మాట్లాడుతూ తన గదికి రప్పించి,బాధితులు లోపలికి వెళ్లి నగ్నంగా ఉన్న సమయంలో,నిందితులు ఒక్కసారిగా గదిలోకి ప్రవేశించి సెల్ ఫోన్లలో వీడియోలు తీసేవారు.అలా వారు తీసిన వీడియోలను సోషల్ మీడియాలో పెడతామని బెదిరించి లక్షలాది రూపాయలు వసూలు చేసేవారు.ఇప్పటికే ఈ ముఠా పలువురిని బ్లాక్ మెయిల్ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది.తాజాగా మూడు నెలల క్రితం మెట్‌పల్లికి చెందిన ఒక వ్యాపారిని టార్గెట్ చేసిన ఈ ముఠా,ఈ నెల 28న ప్లాన్ ప్రకారం మహిళ తన గదికి పిలిపించి నగ్న వీడియోలు తీసింది.ఈ విషయం బయటకు రాకుండా ఉండాలంటే రూ.10 లక్షలు ఇవ్వాలని,లేదంటే చంపేస్తామని బెదిరించారు.దీంతో బాధితుడు ధైర్యంతో పోలీసులను ఆశ్రయించడంతో ఈ ముఠా గుట్టు రట్టయిందని పోలీసులు తెలిపారు.నిందితులు కోరుట్ల రాజ్‌కుమార్,మాగని దేవ నర్సయ్య,బలుమూరి స్వప్న లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు, బట్టు రాజశేఖర్ (ఎర్దండి),సుంకిటి వినోద్(ములరంపూర్),పులి అరుణ్ (మెట్‌పల్లి) లు పరారీలో ఉన్నారని,నిందితుల నుండి 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొగా, అందులో గతంలో వారు తీసిన బ్లాక్ మెయిల్ వీడియోలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు.పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని,ఇటువంటి మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా లేదా అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ నమ్మి మోసపోవద్దని, ఎవరైనా ఇటువంటి వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సిఐ అనిల్ కుమార్ తెలిపారు.ఈ ముఠా గుట్టు రట్టు చేసిన సి.ఐ. అనిల్ కుమార్,ఎస్ఐ కిరణ్ కుమార్,పోలీసు బృందాన్ని జిల్లా పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హత్య కేసులో ఆరుగురికి జీవిత ఖైదు

**⊙సంచలన తీర్పు ఇచ్చిన జగిత్యాల కోర్టు**

**మల్యాల, ప్రభాతవార్త:**

మల్యాల మండలం కొండగట్టులోని బలవంతపూర్ శివారులో 2020 సంవత్సరం నవంబర్ 28న హైదరాబాద్ అల్వాల్ కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ హత్య కేసులో ఆరుగురికి జీవిత ఖైదు విధిస్తూ బుధవారం జగిత్యాల కోర్టు కీలక తీర్పునిచ్చింది, మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు హైదరాబాద్ అల్వాల్ కు చెందిన రాచర్ల పవన్ కుమార్ కు జగిత్యాల పట్టణానికి చెందిన కృష్ణవేణి తో వివాహం అనంతరం కుటుంబ కలహాల తో రెండు కుటుంబాల మధ్య విభేదాలు వచ్చాయి, ఈ క్రమంలో కృష్ణవేణి సోదరుడు జగన్ అనారోగ్యంతో మృతి చెందగా, ఇందుకు పవన్ కారణం అని అనుమానాలు పెంచుకొని , జగన్ కర్మకాండల కార్యక్రమానికి పవన్ ను ఆహ్వానించి పథకం ప్రకారం కొండగట్టు సమీపంలోని బలవంతపూర్ శివారులో ఓ గది లో పవన్ ను బంధించి పెట్రోలు పోసి నిప్పంటించి హతమార్చారు, ఈ కేసును మల్యాల పోలీస్స్టేషన్లో సీఐ కిషోర్ నమోదు చేయగా, తర్వాత సిఐ. డి ,రమణమూర్తి చార్జ్ షీట్ వేశారు, కాగా బుధవారం, ఈ హత్యకు పాల్పడిన ఏడుగురు నిందితులలో రాపర్తి సుమలత అలియాస్ శ్రీలక్ష్మి, రాచర్ల కృష్ణవేణి, రాపర్తి ప్రమీల అలియాస్ రాపర్తి లక్షి ్మ, రాందేవ్ స్వరూప, రాపర్తి గంగాభవాని, ఉప్పు నిరంజన్ రెడ్డి ,( విజయ్ నిందితులు కాగా కేసు నమోదు తర్వాత మృతి చెందాడు) లను అరెస్టు చేసి రిమాండ్ పంపారు, ఈ కేసులో ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా, పూర్తి సాక్షాదారాలు, విచారణ అనంతరం ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి నారాయణ నిందితులపై నేరం రుజువు అయినట్లు నిర్ధారించి జీవిత ఖైదీతో పాటు ఒక్కొక్కరికి పదివేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఈ కేసు పై సాక్షాదారుల సేకరణ నేరం రోజు చేయడంలో చాకచక్యంగా విధులు నిర్వహించిన కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు హరీష్ రాజు కిరణ్‌లను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు,

# క్రూర మృగం దాడిలో మూడు లేగ దూడలు మృతి

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో గుర్తుతెలియని



క్రూరమృగం దాడిలో ఒక రైతుకు చెందిన మూడు లేగ దూడలు

మంగళవారం రోజున రాత్రి సమయంలో మృతి చెందినట్లు తెలిపాడు. రైతు మాట్లాడుతూ ఎప్పటిలాగే లేగ దూడలను తన వ్యవసాయ పొలం వద్ద వాటి రక్షణ నిమిత్తం ఏర్పరిచిన గుడారంలో ఉంచి ఇంటికి వచ్చానని తెలిపాడు.

అట్టి గుడారం ఇనుప జాలీతో తయారు చేయించినప్పటికీ క్రూర మృగం దాన్ని చిందరవందర చేసి అందులో ఉన్న మూడు లేగ దూడల శరీరంలోని కొన్ని భాగాలను మాత్రమే తిని చంపివేసిందని అంటున్నాడు. ఘటనకు సంబంధించిన వివరాలను అటవీశాఖ అధికారులకు తెలుపగా సెక్షన్ బీట్ ఆఫీసర్ సమీనా పర్వీన్ సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదానికి సంబంధించిన వివరాలను రైతుని అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పాడి పశువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని వాటి రక్షణ నిమిత్తం కట్టుదిట్టమైన పశువుల పాకలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రైతుకు తగిన నష్టపరిహారం వచ్చే విధంగా శాఖాపర సహకారం అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ గ్రామంలో ఒకే రైతుకు చెందిన మూడు లేగ దూడలు చనిపోవడం ఇదే ప్రథమం కావడంతో రోధిస్తున్న రైతును సమీప వ్యవసాయ పొలాల రైతులు వచ్చి ఓదారుస్తున్నారు.

## 27వ సారి రక్తదానం చేసిన గంగిపెల్లి విద్యాసాగర్

**జూలపల్లి,ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన శకుంతల అనే మహిళ కి హార్ట్ సంబంధించిన వ్యాధితో కరీంనగర్ లోని ప్రయివేటు హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా అత్యవసరంగా రక్తం ఎక్కించాలని విషయం తెలుసుకున్న ప్రముఖ సామాజిక సేవకుడు,జూలపల్లి గ్రామానికి చెందిన యువకుడు గంగిపెల్లి విద్యాసాగర్ వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్ళి తన 27వ స్వచ్ఛంద రక్తదానం పూర్తి చేసుకున్నారు.దేశమంతా యువత డిసెంబర్ 31 ఎంజాయ్ లో ఉంటే సమాజానికి ఉపయోగపడే పనులలో తనవంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతో 27 వ సారి రక్తదానం చేసిన గంగిపెల్లి విద్యాసాగర్ ని పలువురు అభినందించారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్‌కు వినతి

**ఓదెల ,ప్రభాతవార్త:**

ఓదెల మండలం జీలకుంట గ్రామంలో విద్యాభివృద్ధికి గ్రంథా లయ శాఖ మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి, వార్డు



సభ్యులు వేణు బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు గ్రామంలో యువత, విద్యార్థులకు చదువులో మరింత ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో గ్రంథాల్నయ సౌకర్యం ఎంతో అవసరమని వారు వివరించారు ఈ సందర్భంగా వారి విజ్ఞప్తి ని చైర్మన్ అన్నయ్య గౌడ్ సానుకూలంగా స్పందించి, త్వరలో జీలకుంట గ్రామానికి గ్రంథాల్నయ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గ్రామ సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ నిర్ణయం గ్రామ భవిష్యత్తుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉద్యోగ విరమణ పొందిన జిఎంకు ఆత్మీయ సన్మానం

**రామగిరి, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 3 జిఎంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన నరేంద్ర సుధాకర్ రావు దంపతులకు అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో బుధవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిఎం దంపతులను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇతర అధికారులు కలిసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్ఓటూజిఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ రఘురామ్, మేనేజర్ పెంచలయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు

## సమస్యలను పరిష్కరించండి

**జిఎంకు సర్పంచ్ వినతి**



**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధి సెంటినరీకాలనీలోని సి2 క్వార్టర్లలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు విజ్ఞప్తి చేశారు. బుధవారం సింగరేణి ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర రావుకు ఆమె వినతి పత్రాన్ని సమర్పించారు. నర్సరీ ప్రాంతంలో సి2 క్వార్టర్ల గోడను అనుకొని ఉన్న చెత్తను తొలగించాలని, సెంటినరికాలనీ నర్సరీ ఎదురుగా ఉన్న సి2 క్వార్టర్ల గోడ పక్కకు భారీగా తుమ్మలు, చెత్త చెదారం పేర్కొని పోయి ఉందని, దీంతో మురికి నీరు నిల్వ ఉంటుందని, దీనికి తోడు పాములు, విష కీటకాలు తిరుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో సింగరేణి నిర్మించిన 5 లక్షల గ్యాలన్ల వాటర్ ట్యాంక్ చుట్టూ భారీగా తుమ్మలు పేర్కొనిపోయాయని, వెంటనే వీటిని తొలగించాలని కోరారు. సెంటినరికాలనీలోని మార్కెట్ చౌరస్తా నుండి సి2 క్వార్టర్లకు వెళ్లే రహదారిలో సరైయనీ స్ట్రీట్ లైట్లు లేవని, స్టేడియం ప్రహరిగోడను అనుకొని ఈ రహదారి చీకటిగా మారిందని, ఈ ప్రాంతంలో నూతన విద్యుత్ స్థంబాలు వేయడమా, లేదా, లైటింగ్ కెపాసిటి పెంచడంపై దృష్టి సారించాలని కోరారు.

# ఘనంగా టీపీసీసీ డెలిగేట్ సుజిత్‌రావు జన్మదిన వేడుకలు

## అయ్యప్ప ఆలయంలో స్వాములకు అన్నదానం





**మెట్ పల్లి టౌన్ , ప్రభాతవార్త:** టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావు జన్మదినం సందర్భంగా మెట్ పల్లి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బుధవారం ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ,ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో కోరుట్ల నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలో అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీ చెక్కులు అందించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని గ్రామాలు, వార్డులు, పట్టణాలు ఇలా అన్ని ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారని అన్నారు. నియోజవర్గంలో అపరిష్కృత సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించడానికి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కోరుట్ల నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు అన్ని రకాల సహకారం అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి ఆయనకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి తాము సైతం భాగస్వాములు అవుతుండడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ములచిన్నారెడ్డి, పాతధాం రజ్ పల్లి ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేశ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, మామిడి రాజశేఖర్,ఎండి జాఫర్, మొగిలి రాజేందర్, బైండ్ల శ్రీకాంత్, కోరే రాజ్ కుమార్,అయ్యప స్వాములు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.అయ్యప్ప ఆలయంలో స్వాములకు అన్నదానం... టీపీసీసీ డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు జన్మదినం సందర్భంగా అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి

**మెట్‌పల్లి లో మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి.**

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** నియోజక వర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని,ఇందులో భాగంగా జనవరి 4 తేదీ న మెట్‌పల్లి లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆయన విలేకరులతో ఫోన్ ద్వారా మాట్లాడుతూ..మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు స్మరణ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగా పట్టణంలోని జువ్వాడి భవన్ లో జాబ్ మేళా కి సంబంధించిన కరపత్రాలు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిజ్జరపు శ్రీనివాస్,జాబ్ మేళా కోఆర్డినేటర్ తుమ్మల సదాశివరెడ్డి లు బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా తుమ్మల సదాశివరెడ్డి మాట్లాడుతూ..జువ్వాడి నర్సింగరావు, క్రిష్ణారావు ల సహకారంతో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే పదవ తరగతి,ఇంటర్,ఏదైనా డిగ్రీ, ఉత్తీర్ణత సాధించి,18 నుండి 34 సంవత్సరాల లోపు ఉండాలని,ఒక సంవత్సరం అప్రెంటిషిప్ శిక్షణ కోసం డిప్లొమా లో మెకానికల్,ఈసిఈ,ఈఈఈ ఉత్తీర్ణత సాధించిన 18 సంవత్సరాల నుండి 28 సంవత్సరాల లోపు వారు అర్హులని పేర్కొన్నారు.జాబ్ మేళా స్థలం పట్టణంలోని నరేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 నుండి 4 గంటల వరకు జరుగునని తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెలుముల శ్రీనివాసరావు,మేడిపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ రెడ్డి,నాయకులు అబ్దుల్ హఫీజ్,నాయిని సురేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగరరావు.**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ ముందుకు వెళ్లాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణ బీఆర్ఎస్ నాయకులతో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బుధవారం సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతం,బూత్ స్థాయి కమిటీల నిర్మాణం, కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానాలపై బిఆర్ఎస్ నాయకులతో సవివరంగా చర్చించారు.బీఆర్ఎస్ పార్టీ పట్టణంలో మరింత బలపడేలా అందరూ కలిసి కట్టుగా పనిచేసి,మరోసారి మున్సిపల్ ను బీఆర్ఎస్ కైవసం చేసుకోవాలని తెలిపారు.పార్టీ గెలుపే లక్ష్యంగా,ప్రజల మద్దతే బలంగా బీఆర్ఎస్ విజయ పథంలో ముందుకు సాగాలని,అందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బోయినపల్లి చంద్రశేఖర్ రావు,ఒజ్జెల బుచ్చి రెడ్డి,బర్ల రమేష్,జరుపుల రాయల్,ఎన్నగదుల శ్రీనివాస్,గజం రవి,ఒజ్జెల శ్రీనివాస్,జ్ని జావిద్, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పతకం సాధించిన వెంకటేశ్వర్ కు ఘన సన్మానం

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** బంగారు పతకం సాధించిన తలతోటి వెంకటేశ్వర్ కు పవర్ జిమ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు పన్నెండవ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ చాంపియన్షిప్ 27,28 డిసెంబర్ 2025 కరీంనగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు. గోల్డ్ మెడల్ సాధించిన మెట్పల్లి వాసి తలతోటి వెంకటేశ్వర్లు బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఫీల్డ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు.12వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ ఛాంపియన్షిప్ 2025 కరీంనగర్ పాల్గొని. 200,400 మీటర్స్ పరుగు పందెంలో గోల్డ్ మెడల్ మేడలో సాధించినారు. కరీంనగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం. నిర్వహించిన దానిలో తెలంగాణ నుండి 880 మంది మాస్టర్ అథ్లెటిక్స్ పాల్గొన్నారు. వెంకటేష్ మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆల్ రౌండర్ గంగాధర్ పవర్ జిమ్ మాస్టర్ ఎండి జావిద్, బరోడా బ్యాంక్ మేనేజర్ రవి కుమార్, స్వామి శ్రావణ్. నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



శ్రీ వడగనంబి పీఠాధిపతులు శ్రీ కుమ్మార సీతారామ ఆచార్యుల చేతుల మీదుగా బిజెపి సీనియర్ నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి ఆధ్వర్యంలో వారి స్వగృహంలో గోదాదేవి సహిత రంగనాథుల కళ్యాణం, సమాశ్రయణాలు చక్రాంకితలు వైష్ణవ సాంప్రదాయంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.మొదట గణపతి పూజ హోమము, యజ్ఞం నవగ్రహపూజ అష్టదిక్పాలక పూజ పంచామృత అభిషేకం, మహా సంకల్పం తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోదాదేవి రంగనాథ కళ్యాణ అనంతరం భక్తులు నృత్యంతో ఆకట్టుకున్నారు. 80 మంది భక్తులకు సమస్రయణాయ చక్రాంకితలు వడగనంబి సీతారామ చార్యులు నిర్వహించి దాని సాంప్రదాయాలను పాటించడం గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సీతారామశాస్త్రి దంపతులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములు వితరణ చేశారు ఈ కార్యక్రమం ఇల్లెందుల కృష్ణమాచారి దంపతుల, తిరుమల్ అక్షయ ఆధ్వర్యంలో కళ్యాణమును నిర్వహించారు.అనంతరము భక్తులకు అన్న ప్రసాదము వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ ఆచార్యులు, తోగిటి ఎంబెర్ మానర్, కట్ట శ్రీకాంత్ నవ్యశ్రీ, మండలోజీ, సతీష్ కుమార్ గౌతమి, అన్వితారత్నం, అశ్విత, నారాయణ, సాయి రమేష్ తిరుమల, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గోదాదేవి వేషాధరంలో పాల్గొన్న చిన్నారులు వేదాన్షి అన్వితరత్నం అందర్నీ ఆకట్టుకున్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సరంలో అందరికి విజయాలు చేకూరాలి

**జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్.**




**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బుధవారం న్యాయవాదులకు ముందస్తు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోవు 2026 కొత్త సంవత్సరం మన అందరికీ సరికొత్త విజయాలని అందించాలని ఆకాంక్షించారు.అనంతరం న్యాయ వాదులు స్వీట్లు పంపిణి చేసుకున్నారు.ఈవేడుకల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రణయ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హాఫీజ్, న్యాయవాదులు రాజ్ మహ్మద్,జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటస్వామి, ఏలేటి రామ్ రెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి, దయాకర్ వర్మ, బర్ల లక్ష్మణ్, మధుసూదన్ రెడ్డి, పులి నర్సయ్య, కట్కామ్ వేణుగోపాల్, ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, రాంపల్లి జగన్, నల్ల రాజేందర్, పడిగేలా శ్రీనివాస్, వాల్గోట్ మహేష్, బిగుల్లా శంకర్, ఆకుల మానస, గజభీంకర్ వెంకటేష్, కడారి యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం వద్దుమజ్జిగ ముద్దు

**గంభీరావుపేట: ప్రభాతవార్త:**

మద్యం వద్దు మజ్జిగ ముద్దు అంటూ గంభీరావుపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారము ర్యాలీ నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని గ్రామంలోని ప్రధాన కూడలి నుండి మొదలైన ర్యాలీ గ్రామపంచాయతీ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలఎల్లయ్య మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలు పురస్కరించుకొని యువకులు రాత్రులంతా మద్యం తాగడం, వాహనాలపై స్పీడ్ గా ప్రయాణించడము, రాత్రుళ్ళు గ్రామంలో అలజడి సృష్టించడము వంటి కార్యక్రమాలు చేయడం సరికాదన్నారు.



తద్వారా మద్యానికి బానిసలై అనారోగ్యంతో కుటుంబాలు ఆర్థికంగా చితికి పోయి అనుకోని ప్రమాదాలు జరుగుతాయని యువకులు గుర్తు ఎదగాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలు ప్రతి ఇంట్లో సంతోషకరంగా ఉండేలా, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. గ్రామంలోని కార్యక్రమంలోఉపాధ్యాయ బృందం తోపాటు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.




## రైతులకు అందుబాటులో యూరియా

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**

ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ముందుగానే గ్రామములోయూరియా నిలువ పెట్టినట్లు వెల్జీ పూర్ గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ బుధవారం పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే సాకారముతో ప్యాక్స్ ఆధ్వర్యంలో యూరియా గ్రామములో అందుబాటులోఉందన్నారు.ఇందుకు సహకరించిన ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ, మండల వ్యవసాయ అధికారి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండ వెంకటేశం,ఏఎంసీ చైర్మన్ కంకణాల రాంప్రసాద్ రెడ్డి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లకోమటి శంకర్ కి మరియు యాదవ సంఘం సభ్యులకు గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలోని దాచారం గ్రామంలోబుధవారం గొర్రెలకు నట్టల నివారణ మందులను వేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు అతిథిగా పాల్గొన్నారు.వ్యవసాయముతో పాటు గొర్రెలు, మేకల పెంపకం వల్ల అధిక ఆదాయం లభిస్తుందన్నారు.వాటి ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమన్నారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ రేణుకతో పాటు కార్యవర్గ సభ్యులను యాదవ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలోపశు వైద్యాధికారి పూర్ణ చంద్రిక,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగించండి

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవాప్తదేళ్ల**

బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఈ రెండు మున్సిపాలిటీల్లో బీజేపీని గెలిపిస్తే... అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ప్రజలకు విజ...ప్తి చేశారు. ఇదే విషయాన్ని ప్రజలకు వివరించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో పాదయాత్ర చేసి ఇంటింటికీ వెళ్లాలని పిలుపునిచ్చారు. టిక్కెట్ల విషయంలో పైరవీలు, మొహమాటాలకు తావులేదని, సర్వే రిపోర్టుల ఆధారంగా గెలుపు గుర్రాలకే పార్టీ నాయకత్వం బీజేపీ టిక్కెట్లు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. టిక్కెట్ల కోసం తనతోపాటు తన కుటుంబ సభ్యులకు ఫోన్లు కూడా చేయొద్దని, ఎవరైనా ఒత్తిడి తెస్తే వాళ్లకు వచ్చే టిక్కెట్లు కూడా రావని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం రాత్రి సిరిసిల్లలోని మణికంఠ ఫంక్షన్ హాలులో జిల్లా ముఖ్య నేతలతో బండి సంజయ్ సమావేశం నిర్వహించారు. బండి సంజయ్ తోపాటు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ, మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, చెన్నమనేని వికాస్ రావు, ఎర్రం మహేశ్, కుమ్మరి శంకర్, బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు హాజరయ్యారు.సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లోని పట్టణ, జోన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరైన సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూసిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలో బీజేపీకి మంచి వాతావరణం ఉందని ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు మీరంతా కలిసి ఉంటే ఈ రెండు మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరేయడం తథ్యమన్నారు. ఈసారి గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తామని సర్వే ఆధారంగానే టిక్కెట్ల పంపిణీ ఉంటుందని టిక్కెట్ ఆశించడంలో తప్పు లేదని, గెలవలేని పరిస్థితి ఉన్నప్పుడు అర్థం చేసుకుని పార్టీ గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.టిక్కెట్లు రాకపోయినా పార్టీ పరంగా, నామినేటెడ్ పోస్టుల పరంగా వారికి న్యాయం చేస్తా ఈసారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువ మంది నామినేటెడ్ పోస్టులు దక్కేలా కృషి చేస్తానని చెప్పారు. ఎన్నికల సందర్భంగా టిక్కెట్ల కోసం, ఇతరత్రా విషయాల్లో గొడవలకు దిగే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచేది లేదని వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేస్తాం. టిక్కెట్లు రాలేదనే కోపంతో పార్టీని వదిలివెళ్లాలనుకునే వారి రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈసారి తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, రాజకీయ భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకోవద్దని నాకు పార్టీ గెలుపు, పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని సంక్రాంతి లోపల అమలు చేయాలి

**లేని పక్షంలో సిరిసిల్లలో 10 వేల మందితో మహా ధర్నా**



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:**

'వర్కర్ టు ఓనర్' పథకాన్ని ప్రారంభించాల్సిందేనని లేని పక్షంలో సిరిసిల్ల లోమహాధర్నా చేపడుతామని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ హెచ్చరించారు. బుధవారం సిరిసిల్ల రెండవ బైపాస్ లో అపేరల్ పార్కును కేటీర్ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూసంక్రాంతి లోపలే ఆసాముల లిస్టును ఫైనల్ చేసి, అర్హులైన నేత కార్మికులకు లెటర్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేకుంటే పదివేల మందితో మహాధర్న కార్యక్రమాన్ని చేపడతామని సిరిసిల్ల శాసనసభ్యుడిగా బీఆర్ఎస్ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'వర్కర్ టు ఓనర్' అనే విప్లవాత్మక కార్యక్రమాన్ని సంక్రాంతి లోపలే వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా ఉద్దేశపూర్వకంగా తాత్సారం చేస్తూ, పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించిందని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్ర నుంచి మేల్కొని, సంక్రాంతి లోపలే 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని ప్రారంభించాల్సిందే అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను, నేతన్నల జీవితాలను కాపాడేందుకు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన దూరదృష్టి, మానవీయత, రాజకీయ సంకల్పం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. కేసీఆర్ కరీంనగర్ ఎంపీగా ఉన్న 2005లోనే సిరిసిల్ల నేతన్నల దుస్థితిని, వస్త్ర పరిశ్రమలో నెలకొన్న తీవ్ర సంక్షోభాన్ని గుర్తించి స్పందించిన నాయకుడని గుర్తు చేశారు. ఒక్క వారం వ్యవధిలో తొమ్మిది మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఘటనలతో చలించిపోయిన కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి సోయి రావాలనే ఉద్దేశంతో పార్టీ తరఫున 50 లక్షల రూపాయలను సిరిసిల్ల పద్మశాలి సమాజానికి అందజేసి, నేతన్నలను ఆదుకునే ప్రయత్నం చేశారని తెలిపారు.

కనీసం 1,500 మంది నేత కార్మికులను ఆసాములుగా, అపెరల్ పార్కులో 25,000 మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని గుర్తు చేస్తూ, సంక్రాంతి లోపల చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తప్పదని కేటీర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో. పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, నాయకులు జిందం కళ, గూడూరి ప్రవీణ్, బొల్లి రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘ మండల అధ్యక్షునిగా బాలయ్య

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షునిగా అవారు బాలయ్య బుధవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సింగరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సిద్దం నర్సయ్య,వరాల రాజు, కోశాధికారిగా పుట్ట కుమార్,సాయ కార్యదర్శిగా స్వామి,గౌరవ అధ్యక్షునిగా సిద్దం వేణు,సలహాదారులుగా బాబు,శ్రీనివాస్, వెంకన్న,లక్ష్మణ్,భాగయ్య, తిరుపతి, ప్రభాకర్,బాలయ్య, నవీన్ ఎన్నికయ్యారు.సంఘ సభ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు నమోదు చేయాలి

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**



:ఎరువులు కొనుగోలు చేస్తున్న రైతుల పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పెద్దూర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో బుధవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా షాపుల్లో ప్రస్తుతం రిజిస్టర్, స్టాక్ ఎరువుల నిలువలను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని బస్తాల ఎరువులు విక్రయించారో ఆరా తీశారు.ఇప్పటిదాకా విక్రయించిన ఎరువుల, రైతుల పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫెర్టిలైజర్ షాప్ లు ఉదయమే తెరవాలని, సాగుకు అనుగుణంగా ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉప సర్పంచుల అధ్యక్షుడిగా కమలాకర్ రెడ్డి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల ఉప సర్పంచ్ ల అధ్యక్షుడిగా లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి బుధవారం ఎన్నికయ్యారు. మండల స్థాయి పంచాయతీ ఉపసర్పంచులు సమావేశం ఏర్పాటు చేసుకొని మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డిని మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు, సమావేశంలో మండల స్థాయి పలువురు ఉపసర్పంచ్లు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారికి నూతన సర్పంచ్ సన్మానం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని రేపాక గ్రామానికి బుధవారం విచ్చేసిన సిరిసిల్ల డి ఎస్పీ కె.నాగేంద్ర చారిని గ్రామ సర్పంచ్ కాత మల్లేశం శాలువాతో సత్కరించారు.విధుల్లో భాగంగా తాళ్లపల్లెపల్లె గ్రామములో కేసు విచారణలో భాగంగా వచ్చిన అధికారిని రేపాక గ్రామ పంచాయతీ కి సాధారంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు

## ఎన్ హెచ్ ఆర్ సి దుస్తుల పంపిణి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని నర్సక్కపేట గ్రామములో నివసిస్తున్న వలస కూలీల పిల్లలకు జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు బుధవారం దుస్తులు అందించారు.రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నాడి సత్యనారాయణ రెడ్డి దాదాపు 20మంది పేద పిల్లలకు నూతన దుస్తులు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కమిటీ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు.



# ఉద్యోగంలో చేసిన సేవలు శిరస్థాయిగా గుర్తింపు ఉంటాయి

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ఉద్యోగులను చేసిన సేవలు చిరస్థాయిగా ఉంటాయని జిల్లా అశోక్ కుమార్ పేర్కొన్నారుపదవి విరమణ పొందిన ఎ ఆర్ సయ్యద్ తకీద్దీన్ కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు..విషయం పోలీస్ శాఖలో గత 30 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఎ ఎస్ సయ్యద్ తకీద్దీన్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమని అన్నారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన ఎఆర్ ఎస్ ఐ సయ్యద్ తకీద్దీన్ గారిని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారుఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు కిరణ్ కుమార్, వేణు సిబ్బంది పాల్గొన్నారు

# నేడే తుంగుర్ గ్రామ పంచాయితీ భవన నిర్మాణ భూమి పూజ

**-ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోబోతున్న**

**సర్పంచ్ రాజగోపాల్ రావు**

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ తుంగూరు గ్రామం లో ఎన్నో రోజులుగా గ్రామపంచాయతీ భవనం లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చిరకాల కోరిక ఇకనుండి తీరబోతుంది. ఈనెల 22న నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత సర్పంచ్ గా గెల్పొందిన రాజగోపాల్ రావు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తన సొంత భూమిని గ్రామపంచాయతీ భావన కోసం కేటాయించగా గ్రామపంచాయతీ భవన నిర్మాణం ప్రారంభోత్సవం ఈ రోజున ఘనంగా ప్రారంభించబోతున్నారు. జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదగా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నట్టు తెలిపారు. మాట అంటే తప్పని మహారాజుల ప్రమాణ స్వీకారం చేసిన వారం రోజులకే గ్రామ పంచాయతీ నిర్మాణానికి భూమి పూజ చేయడం ఇప్పటివరకు ఈ రాజకీయ నాయకుడు చేయని పని అని రాజకీయ నాయకులు హామీలు ఇవ్వటం వరకే కానీ అమలు చేయడానికి నన తిప్పలు పడుతున్న ఈ కాలంలో ఇచ్చిన మాటకు కట్టుబడి భూమిని ఇచ్చి ప్రమాణ స్వీకారం చేసిన వారం రోజులకే భూమి పూజ చేయడం చాలా గొప్ప విషయమని ప్రజలు రాజగోపాల్ రావును పొగడ్తలతో ముంచేత్తుతున్నారు. ఇకనుండి గ్రామానికి అవసరమైన అన్ని అభివృద్ధి పనులపై మాత్రమే తన ధ్యాస ఉంటుందని రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని గ్రామ అభివృద్ధి కోసం ఎవరు ఎటువంటి సలహాలు ఇచ్చిన స్వీకరించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని అన్ని పార్టీల నాయకులు గ్రామ అభివృద్ధికి కలిసి ముందుకు నడుద్దామని సర్పంచ్ రాజగోపాల్ రావు తెలిపారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డా.సుధ కల్యాణ్ గారి సౌజన్యం తో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల స్కీమ్ లో చర్యలు తీసుకుంది.పేద మధ్యతరగతి ప్రజల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది.ఉపాధ్యాయుల సమస్యలు,పెన్షనర్స్ సమస్యలు నా దృష్టికి వచ్చాయి అని పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి వారంలో జీతాల చెల్లింపు చేయటం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ బోగ రమేష్ ,స్టేట్ కమిటీ సభ్యులు రఘుపతి, రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులు సుధ రాజేందర్,జిల్లా అధ్యక్షులు రామచంద్రం ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధిని తీసుకురా వాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం కొనసాగాలని, జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ జిల్లా అబివృద్దిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన పత్తిపాక మల్లేశం కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 60 వేల రూపాయల విలువ గల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రావు,చెట్పల్లి సుధాకర్,శరత్ రావు,తదితరులు ఉన్నారు.



# జగిత్యాల వార్త



## తపోవన్ హై స్కూల్‌లో ఇంగ్లీష్ కార్నివాల్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:





ఇంగ్లీష్ భాష మీద అవగాహన కొరకు ఏర్పాటుచేసిన కార్యక్రమం ఇంగ్లీష్ కార్నివల్. గ్లోబల్ లాంగ్వేజ్ అయినా ఇంగ్లీష్ భాష మీద పట్టు ఎలా సాధించాలి? ఎలా నేర్చుకోవాలి అనే అవగాహన కొరకు బుధవారం జగిత్యాల కేంద్రంలో ని దేవిశ్రీ గార్డెన్లో తపోవన్ హైస్కూల్ మేనేజ్మెంట్ వారు విద్యార్థుల కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులైన డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషా గురించి ఎన్నో విషయాలను తెలిపారు. ఇంగ్లీష్ రావాలంటే ఇంగ్లీష్ పత్రికలు ఇంగ్లీష్ కి సంబంధించిన రకరకాల మ్యాగజిన్లు చదవాలని అన్నారు .ఈ కార్యక్రమం లో పిల్లలు ఇంగ్లీష్ కు సంబంధించిన రకరకాల స్కిట్స్,కన్వర్జేషన్లు, స్పీచ్ ఆహ్వాన పత్రికల సమాచారం ఇచ్చారు. తదనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం ,అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయి మధుకర్, రేచపల్లి సర్పంచ్ బాస మహేష్ పాఠశాల కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్ ,ప్రిన్సిపల్ శ్వేత, మరియు ఈ. ఈ. ఎల్. ప్రోగ్రామ్ ఇంచార్జీ కళ్యాణి , కల్చరల్ ఇంచార్జీ దూడ రాజేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పరిశీలించిన కమ్మునూర్ గ్రామ సర్పంచ్

**-ఆహార నాణ్యతలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని సూచన**

బీర్‌పూర్-ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కమ్మునూర్ గ్రామంలో నూతనంగా ఏర్పడిన పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లలతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. ఆహార నాణ్యతలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సరైన విధానాలు పాటించాలని ఆహారం నాణ్యతగా అన్ని రకాల మెనూ విధానాలు పాటిస్తూ అందించాలని సూచించారు. సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే గ్రామంలో గ్రామ సమస్యలపై తనదైన శైలిలో పరిష్కారం చేస్తూ రైతు యువ సర్పంచ్ గా తోట శ్రీనివాస్ ప్రజల మన్ననాలు పొందుతున్నాడు. ఈ విధంగా నెలలో ఒకటి రెండు సార్లు అయినా పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు ఎటువంటి లోటుపట్లు లేకుండా చూసుకుంటానని మధ్యతరగతి విద్యార్థులు పేద విద్యార్థులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తోట శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ తరాల్ల మల్లేశం వార్డ్ మెంబర్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో మహిళా, శిశు సేవలు అందించాలి

■బరువు తక్కువ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి

■అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:





మహిళ శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మహిళలకు, శిశువులకు మెరుగైన సేవలు అందించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల సేవలపై సమీక్ష సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. మిషన్ వాత్సల్య, పోషణ్ అభియాన్, మహిళ సాధికారత, సఖి కేంద్రం, బాలసదనం, శక్తి సదన్ తదితర విభాగాల అధికారులతో మహిళలు శిశువులకు అందిస్తున్న సేవలను అడిషనల్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యతోపాటు పోషకాహారం అందిస్తున్న అంగన్వాడీల్లో పిల్లల నమోదు హాజరు ఎక్కువగా ఉండేలా చూడాలన్నారు. అంగన్వాడికి హాజరయ్యే పిల్లల బరువు ఎత్తు కొలుస్తూ వారిని వయసుకు తగిన బరువు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహ సందర్శనలు చేస్తూ తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాముఖ్యతను వివరించాలని అన్నారు. గర్భిణీలు బాలింతల ఆరోగ్యం, తీసుకోవలసిన ఆహారం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయ్యేలా ప్రోత్సహించాలని తెలిపారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల ఫిర్యాదు కమిటీలను తరచుగా పర్యవేక్షించాలని ఆదేశించారు. బాల సదనం లో చదువుతున్న విద్యార్థుల వివరాలు, శిశు గృహ నుండి దత్తతకు వెళ్లిన శిశువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం సభను పకడ్బందీగా నిర్వహించాలని, వివిధ శాఖలకు చెందిన అధికారులు శుక్రవారం సభలకు తప్పనిసరిగా హాజరై మహిళా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత, పోషకాహారం అవసరాన్ని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోషణ్ అభియాన్ సిబ్బందిని ఆదేశించారు. ఆపరేషన్ స్మైల్ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల్లో భాగంగా పని నుండి విముక్తి కల్పించిన పిల్లల వివరాలను వారి ప్రస్తుత పరిస్థితిని గురించి ఐసిపిఎస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన మహిళలకు తగిన వైద్య న్యాయసహాయం అందించాలని, అవసరమైన వారికి ఆశ్రయం కల్పించాలని అన్నారు. జనవరి ఒకటి నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి, సీడీపీవోలు సుగుణ, శ్రీలత, డీసీపీవో పర్వీన్, చైల్డ్ హెల్ప్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, మహిళ సాధికారాత కేంద్రం కో ఆర్డినేటర్ కట్కూరి శ్రీలత, సఖి అడ్మిన్ లక్ష్మి, బాల సదన్ సూపరెండెంట్ సంతోషిని, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యార్థులకు మోడీ గిఫ్ట్‌గా సైకిళ్ళ పంపిణీ

## వెల్ది సర్పంచ్ పెంచాల కిషన్ రావు

మానకొండూరు ప్రభాతవార్త:



దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని వెల్ది గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, ఎంఈఓ మధుసూదనాచారి ముఖ్య అతిథిగా పాల్గొని సైకిలను విద్యార్థులకు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి మోడీ గిఫ్ట్ గా బండి సంజయ్ కుమార్ సైకిలను పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు పరీక్ష ఫీజులను బండి సంజయ్ కుమార్ తన సొంత ఖర్చులతో ప్రభుత్వానికి ఫీజులు చెల్లించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం మంచి విద్యతోపాటు క్రమశిక్షణ ను అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు నగునూరి ప్రవీణ్, తాళ్ల పెల్లి తిరుపతి, రుద్రవరం మధు, ఎనగంటి ఋషి, మేడి పరమేష్, రమేష్, అన్నపురం శ్రీనివాస్, వార్డు సభ్యులు గడమల్ల రేవన్ , సరిత, జోష్న , రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రుద్రవరం పద్మ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, దేవాలయ చైర్మన్ విశ్వనాథ చారి, గ్రామస్తులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడి నిర్మాణానికి భూమిపూజ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలోని దుర్గమ్మ గుడి నిర్మాణ పనులకు జరిగిన భూమిపూజ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్యశ్రీనివాసరావు, వార్డు మెంబర్ ఎస్. కొండల్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు కొత్త తిరుపతిరెడ్డి, మామిడి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## డిజిటల్ అరెస్ట్, ఏ పీ కే ఫైల్స్ ఆన్లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఆదేశానుసారం నాబార్డ్ ఆర్థిక సహాయముతో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం మండలం లోని పర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం రాజమహేంద్రవరం విభూతి బ్రదర్స్ కళాజాత బృందం వీధి నాటిక జానపద గీతాలు మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు,ప్రజలకు అవగాహన కల్పించారు. కరీంనగర్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు బ్యాంకు స్కీమ్స్ కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన 436, ప్రధానమంత్రి సురక్ష 20 రూపాయలు, అటల్ పెన్షన్ యోజన పథకం బాలిక సుకన్య సమృద్ధి యోజన పథకం ,ఎన్పీఎస్ వాత్సల్య ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ సైబర్ మోసాల నుండి జాగ్రత్తలు వహించి ఓటిపి ఎవరికి తెలియపరచవద్దు డిజిటల్ అరెస్టులు నమ్మవద్దు ఏపీకే ఫైల్స్ బ్లూ రంగులో ఉండే యాప్ ను ప్రెస్ చేయవద్దు ఆన్లైన్ యాప్ లను డౌన్లోడ్ చేయవద్దు ఈ విషయాలన్నీ కళాకారులు విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు తెలుపాలని అవగాహన కల్పించి ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమం లో శాతవాహన గ్రామీణ బ్యాంక్ మేనేజర్, పాఠశాల విద్యార్థులు, హెడ్మాస్టర్ నరేష్, సీఆర్పీ, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భగవతి, అర్విన్‌ట్రీలో క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



భగవతి , అర్విన్‌ట్రీ స్కూల్స్‌లో క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించినట్లు ఒక ప్రకటనలో స్కూల్ యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ రమణారావు, డైరెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రతిభ, ఉత్సాహం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా 2025 సంవత్సరంపై సమీక్షను, అలాగే 2026 సంవత్సరానికి సంబంధించిన సంకల్పాలు, లక్ష్యాలను వారు వివరించారు. అనంతరం రమణారావు 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించారు.

## రుద్రంగి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏఎస్పీ

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఏఎస్పీ రుత్విక్ సాయి బుధవారం సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిబ్బంది పనితీరు, స్టేషన్ లో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజిబుల్ హోలీ సింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు తరుచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజలకు సైబర్ నేరాలు, గంజాయి, ట్రాఫిక్‌నియమాలు, బెట్టింగ్ యాప్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలునిర్వహించాలని, పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలనిసిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి అవంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతగా జరిగేలా చూడాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఈశ్వర్ రెడ్డి...

-- ఘనంగా వీడ్కోలు సన్మానం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** ఉపాధ్యాయుడిగా తన సుదీర్ఘ ప్రస్థానంలో అంకితభావంతో పనిచేసి, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన పలకల ఈశ్వర్ రెడ్డి సేవలు అభినందనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందుతున్న ఈశ్వర్ రెడ్డి సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.

-- సేవలు చిరస్మరణీయం... మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య...

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య మాట్లాడుతూ... సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఉన్న గౌరవం సాటిలేనిదని అన్నారు. నిబద్ధత, క్రమశిక్షణతో ఈశ్వర్ రెడ్డి విద్యారంగానికి అందించిన సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

-- ఆదర్శప్రాయమైన ప్రయాణం... ఎంఈఓ శ్రీనివాస్...



అనంతరం ఎంఈఓ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ... విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా, నిజాయితీగా పనిచేసి ఈశ్వర్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి దంపతులను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అతిథులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆయన పదవీ విరమణ తర్వాత శేష జీవితం ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బొరిగాల తిరుమల, ఆసియా నందం, స్వామి రావు, అర్చన అవస్థి, శోభారాణి, వేల్పుల రత్నం, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గుండెపోటుతో మాజీ సింగిల్ విండో చైర్మన్ మృతి

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్, పోతిరెడ్డి పల్లి పాత విండో చైర్మన్ మ్యాక సమ్మయ్య (56) బుధవారం మృతి చెందాడు. గత మూడు రోజులుగా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కు గురై చికిత్స పొందు తున్న క్రమంలో బుధవారం మధ్యాహ్నం అస్వస్థకు గురికావడంతో గమనించిన కుటుంబ సభ్యులు హన్మకొండ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించే సరికి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా సమ్మయ్యకు భార్య, కుమారుడు ఉన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మాంటిస్సోరి ప్రిన్సిపాల్ గీతాషాజు అన్నారు. బుధవారం పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన మహమ్మద్ నూరిన్ జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత నెల డిసెంబర్ 25న వనపర్తిలో జరిగిన అండర్ - 14 హాకీ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభను కనపరిచినందుకు జనవరి 2 వ తేదీన మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో జరిగే జాతీయ స్థాయి అండర్ - 14 బాలికల హాకీ పోటీల్లో ఎంపిక కావడం అభినందనీయమన్నారు. నూరిన్ ను స్ఫూర్తిగా తీసుకొని ఇతర విద్యార్థులు క్రీడాకారులుగా తయారు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ షాజూ థామస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ శౌర్య పథకం అందుకున్న డీఎస్పీ రవీందర్.

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త.** ములుగు జిల్లా డీఎస్పీ ఎన్. రవీందర్ కి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన శౌర్య పథకంను ప్రదానం చేసింది. తన సేవా కాలంలో చూపిన అసాధారణ ధైర్యసాహసాలు, కర్తవ్యనిష్ఠకు గాను ఈ పురస్కారం అందించబడింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపీఎస్ డీఎస్పీ ఎన్. రవీందర్ ని ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్పీ రవీందర్ పని చేసిన కఠినమైన అటవీ ప్రాంతాల్లో మావోయిస్టు నిరోధక చర్యల్లో చేసిన కృషికి, వరద సహాయక చర్యల్లో, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తు నిర్వహణలో, గ్రామపంచాయతీ ఎన్నికలు మరియు మేడారం మహాజాతర నిర్వహణలో డీఎస్పీ రవీందర్ చూపిన ధైర్యం, సమర్థత ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఇలాంటి అధికారులు జిల్లా పోలీస్ విభాగానికి గర్వకారణమని, యువ పోలీస్ అధికారులకు ఆదర్శంగా నిలుస్తారని ఎస్పీ తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలని మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్ తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో కందికట్ల పద్మ వైష్ణవి బోటిక్ 2014లో ప్రారంభించి బుధవారం 12వ వార్షికోత్సవాన్ని నిర్వహించి కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్ మాట్లాడుతూ ధర్మారంకు చెందిన కందికట్ల పద్మ మెప్మా, జమ్మికుంట మున్సిపల్ చేయూతతో 5,000 రూపాయలతో మగ్గం వర్క్ ప్రారంభించి నేడు లక్షల రూపాయల ఆర్థిక ఉన్నతి సాధిస్తుందన్నారు. మగ్గం వర్క్, ఎంబ్రాయిడరీ, ఎంబ్రాయిడరీ ఫోటో ఫ్రేమ్ ల తయారీతో పాటు పర్యావరణాన్ని కాపాడేందుకు కాటన్ క్లాత్ ల పై స్క్రీన్ ప్రింటింగ్ చేయడాన్ని అభినందించారు. వేలాది మందికి మహిళలకు స్టిచ్చింగ్ మగ్గం వర్క్ లో శిక్షణను ఇచ్చిందన్నారు. పద్మను స్ఫూర్తిగా తీసుకొని మహిళా సంఘాలకు చెందిన మహిళలు తాము చేపట్టిన ఉపాధి వ్యాపార రంగాల్లో ఉన్నతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, మెప్మా జ్యోతి పాల్గొన్నారు.

# నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజ మణికాను ప్రకాష్ 2014లో ములుగు పట్టణంలో గేటుకు తాళం పగలగొట్టి ఓ ఇంట్లో ప్రవేశించి బాధితులను కత్తితో బెదిరించి నాలుగు తులాల బంగారు నగలు, పదివేల రూపాయల నగదు దోచుకున్నాడు. మొత్తం విలువ లక్షయ పది వేల రూపాయలు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. 2022లో నిందితుడిపై చార్జిషీటర్ దాఖలు చేయగా కోర్టులో కేసు విచారణ జరుగుతుంది ఈ కేసులో కోర్టుకు హాజరు కాకపోవడంతో నిందితుడిపై ఈ ఏడాది ఏప్రిల్ 28న కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ ను జారీ చేసింది. నిందితుడి చిరునామా సరిగా లేకపోవడంతో వారెంట్ నకలు ములుగు పట్టణంలో పలు బహిరంగ ప్రదేశాల్లో మంగళవారం అతికించారు. 30 జనవరి 2026 లోగా ములుగు కోర్టులో హాజరు కావాలని సూచించారు. సమాచారం తెలిసినవారు ములుగు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగలరని ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

# వృత్తి విద్య కోర్సులపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం, కమలాపూర్:**



ప్రేమ్ శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల కమలాపూర్ పదవ తరగతి, ఇంటర్మీ డియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వృత్తివిద్యా కోర్సులు మీడియా ఎంటర్టైన్మెంట్, మల్టీ మీడియా అప్పారెల్ (అసిస్టెంట్ ఫ్యాషన్ డిజైనింగ్) లో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూతం పోచంపల్లి నందు కల స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను సందర్శించడం జరిగింది. ఈ సమస్త యజమాన్యం వివిధ వృత్తి విద్య కోర్సులకు సంబంధించిన విషయాలను నైపుణ్యాలను, మెలుకువలను విద్యార్థులకు వివరించారు. ఈ సమస్త నందు ఎలక్ట్రిషన్ మొబైల్ ఫోన్ రిపేరింగ్, కంప్యూటర్ హార్డ్వేర్, సోలార్, ఎలక్ట్రికల్, ఎంబ్రాయిడరీ, టాలీ, జీఎస్టీ, అకౌంటెంట్స్ మొదలైన 18 కోర్సులను రెసిడెన్షియల్ విధానంలో మూడు నెలల వ్యవధితో పూర్తిగా ఉచితంగా విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలియపరిచారు. ఈ సందర్శనలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ జి. అనిత పాల్గొన్నారు.

# రామప్ప చెరువు ఆయకట్టుకు పూర్తిస్థాయి సాగుకు తైబెంది ఖరారు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

రామప్ప చెరువు పరిధిలో ని ఆయకట్టులో సాగవుతున్న పూర్తిస్థాయి పంట సాగుకు అనుమతిస్తున్నట్లు ములుగు నీటిపారుదల శాఖ డి ఈ రవీందర్ తెలిపారు. బుధవారం పాలంపేట గ్రామంలోని రైతువేదిక హాలులో జరిగిన నీటిపారుదల, వ్యవసాయ, రెవిన్యూ ,మరియు రైతులతో తైబంది గురించి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామప్ప చెరువులో 33 ఫీట్ల నీటి సామర్థం ఉన్నందున రామప్ప చెరువు ఆయకట్టు పూర్తిగా సాగుకు అనుకూలంగా వీలవుతుందని డి ఈ. పేర్కొన్నారు. రామప్ప చెరువు లోని పంట సాగు కోసం అధికారులు రైతుల తో నిర్వహించిన సమావేశం పూర్తిస్థాయి పంట సాగు కోసం ఏకగ్రీవ తీర్మానం జరిగిందని డి ఈ తెలిపారు. చెరువులో కానీ కాలువలలో మోటర్లు ఇంజన్లు బిగించి అనైతికంగా నీటిని వాడుకుని రైతులకు ఇబ్బంది కలిగించి నట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డి ఈ రవీందర్ హెచ్చ రించారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గిరిబాబు ,ఏ ఈ శివకుమార్, ఏవో శైలజ, ఏఈఓ సునీల్, రైతులు, జగన్మోహన్రావు, బుర్ర సమ్మయ్య, వాకులా భరణం శ్రీనివాస్, దండేపల్లి సారంగం, తడుక బాబు, పంతుల ఐలయ్య బుసిగింపుల కిష్టయ్య, పాలంపేట, రామంజపూర్, వెలుతుర్లపల్లి, నారాయణగిరిపల్లి, గ్రామాల రైతులు తదితరు పాల్గొన్నారు

# వార్డు సభ్యులకు సగర సంఘం నాయకుల సన్మానం

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలోని శ్రీరాముల పేట గ్రామం లో ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో సగర కులస్తుడైన కుర్మిండ్ల మల్లయ్య, అదే విధంగా రెడ్డిపల్లి లో గంటి తిరుపతి సగర, వల్భాపూర్ లో నలుబాల రాజేష్ లు వార్డు సభ్యులుగా గెలుపొందారు. ఈ సందర్భంగా బుధవారం వారికి వీణవంక మండల కేంద్రంలో జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నలుబాల బిక్షపతి సగర, జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్, వీణవంక మండల అధ్యక్షుడు గుంటి అశోక్ సగర, శ్రీరాముల పేట, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దేవునూరి రాజేందర్, గుంటి రాజయ్య సగర లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులకు ప్రేరణాత్మక అవగాహన సదస్సు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి పాఠశాలలో 8వ, 9వ, 10వ తరగతుల విద్యార్థిని-విద్యార్థుల కోసం ప్రేరణాత్మక అవగాహన సదస్సును బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో, శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి దివ్య అనుగ్రహములతో, అలాగే ఎన్‌సీఈఆర్టీ మరియు రాష్ట్రస్థాయి నిపుణుల ఆధ్వర్యంలో జరిగింది. మధ్యాహ్నం ప్రారంభమైన ఈ సదస్సుకు కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ పి. మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రోత్సాహకరంగా మాట్లాడారు. కార్యక్రమానికి డాక్టర్ యాదగిరి శేఖరరావు ముఖ్య అతిథిగా పాల్గొని అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రజ్ఞా వికాస్ గౌరవ అధ్యక్షులు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల్లో చదువుపై ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించడం, లక్ష్య సాధనకు అవసరమైన సరైన మార్గదర్శక సూత్రాలు వివరించారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. చివరగా డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో





పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇటువంటి అవకాశాలను విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# విశ్వభారతి పాఠశాలలో చిన్న జీయర్ స్వామి ప్రవచనాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ధనుర్మాస ధర్మప్రచార వారోత్సవాల సందర్భంగా శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజరుల వారు విశ్వభారతి పాఠశాలను సందర్శించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సంప్రదాయ పద్ధతులపై మార్గదర్శకాలు చేశారు. చిన్నప్పటి నుంచే సాంప్రదాయాల్లో ఎదగాలని, రేపటి తరానికి ఉపయోగపడేలా క్రమశిక్షణతో సత్ప్రవర్తనలు పాటించాలని సూచించారు. పాఠశాలలో జరిగిన పోటీల్లో గెలిచిన విద్యార్థులకు, ఉత్తమ ఉపాధ్యాయులకు స్వామి వారు బహుమతులు ప్రదానం చేశారు. నూతన



సంవత్సరం ప్రారంభంలో విశ్వభారతి విద్యాసంస్థల క్యాలెండర్‌ను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రజ్ఞా రాష్ట్ర కోఆర్డినేటర్ యాదగిరి శేఖర్ రావు, స్థానిక ఎన్‌టీపీసీ వికాస తరంగిణి ప్రతినిధులు సత్యనారా యణరావు, శ్రీపతిరావు, సుకన్య, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, "భారత దేశ ఔన్నత్యానికి ధర్మప్రచారం, క్రమశిక్షణ కీలకం. చిన్నప్పటి నుంచే సత్ప్రవర్తనలు మనల్ని రక్షి స్తాయి, ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయి" అని అన్నారు.

## ప్రశాంతంగా వేడుకలు జరుపుకోండి

**-పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ**


**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ప్రశాంతంగా జరుపుకోవాలని, అనవసరంగా కేసుల పాలవ్వదని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డిసెంబర్ 31 సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని సూచించారు. పట్టణంలోని ట్యాంక్ బండ్ సాగర్ రోడ్‌లోని గల బెల్ట్ షాపులు మూసివేయాలని హెచ్చరించారు. ప్రతి జంక్షన్ వద్ద పోలీస్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి వార్డులో రెండు పెట్రోలింగ్ పార్టీలు తిరుగుతాయని తెలిపారు. సంతోషం కోసం మత్తులో బండి నడిపి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని సూచించారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావు, రూరల్ ఎస్సై మల్లేష్, బసంత్ నగర్ ఎస్ఐ శ్రీధర్ పాల్గొన్నారు.

## మరణ ధృవీకరణ పత్రాలు అందజేసిన సర్పంచ్ సతీష్

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రంలో ఇటీవలి కాలంలో మృతిచెందిన ముద్దసాని రాజయ్య , చెట్ల ఆలోజి తల్లి సాయమ్మ అలాగే రామినేని రాయమల్లమ్మ మృతుల కుటుంబ సభ్యులకు స్వయంగా వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులతో పరమర్శించి వారికి మరణ ధృవీకరణ పత్రాలు అందజేసిన ఓదెల గ్రామ సర్పంచ్ కనకి రెడ్డి సతీష్ అనంతరం మృతుల కుటుంబాలు సర్పంచ్ సతీష్ తోపాటు పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ చనిపోయిన కుటుంబాలు గ్రామ పంచాయతీ చుట్టూ తిరగకుండా మా ఇంటికే వచ్చి ఇవ్వడం చాలా మంచి విషయమని గతంలో కొన్ని కుటుంబాలు డెత్ సర్టిఫికెట్ తీసుకోక సర్టిఫికెట్ అవసరం ఉన్నపుడు గ్రామపంచాయతీ వద్దకు వెళ్తే గడవుతీరాక ఇప్పుడు తమ పరిధిలో లేదని మళ్ళీ నోటరీ ద్వార అప్లై చేసి ఆర్డీవో నుండి తీసుకుంటున్నారని ఇప్పుడు ఒక్క రూపాయి ఖర్చులేకుండా సర్పంచ్ గారే స్వయంగా వచ్చి ఇవ్వడం సంతోషమని అన్నారు ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు చింతం తిరుపతి, అప్పని తిరుపతి, రాపెల్లి రాజయ్య అలాగే గోపతి ప్రవీణ్ ,ముద్దసాని కుమారస్వామి, క్రాంతి, చేరాలు, బోడకుంట బాలరాజు, పోలోజు రమేష్, కుమార్ మృతుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయం

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణిలో వాహనాలను అద్దె ప్రాతిపదికన నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్న యాకూబ్ గత కొద్ది నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబానికి అండగా నిలుస్తూ తమ వంతు సహకారంగా వాహన యజమానులు యాకూబ్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. రూ.50వేలు పోస్ట్ ఆఫీస్లో ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ పాస్ బుక్కును కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాహన ఓనర్స్ అసోసియేషన్ ఆర్జీ 2 అధ్యక్షుడు సుందిళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి పోలవేన రమేష్, వైస్ ప్రెసిడెంట్ చొప్పరి సారయ్య, కర్రి హేమంత్ కుమార్, తోట సంపత్, పిడుగు లవకుశ, అప్సర తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి ఆర్జీ 3 జిఎం

**-ఘనంగా ఆత్మీయ సన్మానం**

**రామగిరి, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 3 జిఎంగా విధులు నిర్వహించిన నరేంద్ర సుధాకర రావు బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. జిఎం కార్యాలయంలో ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన జిఎం నరేంద్ర సుధాకర రావు అలివేణి దంపతులను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జిఎం కొలిపాక నాగేశ్వర రావు, ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులు ఘనంగా సన్మానించి, వారి శేష జీవితం ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన జిఎం నరేంద్ర సుధాకర రావు మాట్లాడుతూ ఏరియాలో జిఎం కార్యాలయం ఎంతో కీలకమని, ఇక్కడ తీసుకునే నిర్ణయాల వలన గనులలో పనులు త్వరత గతిన పూర్తవుతాయని, మీ అందరి సహకారంతో రెండున్నర సంవత్సరాలు ఏరియాలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించానని, అందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ఎస్ఓటూజిఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు బి.సుదర్శనం, రాజేంద్ర కుమార్, మురళీ కృష్ణ, రాజారెడ్డి, జనార్ధన రెడ్డి , సిజె.సురేఖ, రాజేశ్వరీ, ఐలయ్య, రవి చరణ్, షబ్బీరుద్దీన్ తదితరులున్నారు.

## 25 బెంచీల అందజేత



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దాస్ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 25 బెంచీలను అందజేశారు. విద్యార్థులకు ర్చోవడానికి పడుతున్న ఇబ్బందులను ఉపాధ్యాయులు సేవా సమితి దృష్టికి తీసుకు రాగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి పబ్లిక్ స్కూల్, మల్యా యశస్వి సహ కారంతో రూ.1.30లక్షలతో 25 బెంచీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, దాస్ సేవా సమితి సభ్యులున్నారు.

## రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని తొలగించిన వార్డు మెంబర్

మల్యాల, ప్రభాతవార్త



నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలక సభ్యులు అభివృద్ధి, సమస్యలపై ఉత్సాహం కనబరుస్తున్నారు, బుధవారం మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామపంచాయతీలో 4 వ వార్డు సభ్యులు నాగులపేట వనిత సంజీవ్ లు కొండగట్టు ప్రధాన రోడ్డు మార్గంలో పేరుకపోయిన ఇసుక ,మట్టి వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడంతో, పాటు ప్రమాదాలకు హేతువుగా కావడంతో బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో చదును చేపించారు, ఇటువంటి సామాజిక సేవ కార్యక్రమం చేపట్టడం వల్ల వాడు మెంబర్ వనిత సంజీవ్ లను పలువురు అభినందించారు,

## గుమ్లాపూర్ సమ్మక్క సారలమ్మ కమిటీ ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త,

మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలోని సమ్మక్క సారలమ్మ దేవస్థాన నూతన అధ్యక్షులుగా సంద వేణి రాజు, ఉపాధ్యక్షులుగా కోలాపురి నాంపల్లి, మండల మల్లేశం, కర్రే కాంతం, బుర్ర తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా ఉప్పు కరుణాకర్, కోశాధికారిగా సామనపల్లి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా రూపురెడ్డి అజయ్ రెడ్డి, కోట శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా కోలాపూరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా మండల లక్ష్మ ్మయ్య, కోలాపురి అంజయ్య, బత్తుల లక్ష్మీ ్మనారాయణ, బద్దెనపల్లి రాజు లు ఎన్నికయ్యారు.

## టెట్ పరీక్ష నిర్వహణ పై సమీక్ష సమావేశం

**160 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు**

**జనవరి 4న జేఎన్టీయూహెచ్ లో పరీక్ష**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జనవరి 4న జెఎన్టియు హెచ్ కాలేజీలో నిర్వహించు టెట్ పరీక్ష కొరకు అవసరమైన ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులతో బుధవారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జేఎన్టీయూ హెచ్ కేంద్రంలో 160 మంది అభ్యర్థులకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ పద్ధతిలో ఉదయం 9 నుండి 11:30 వరకు, మధ్యాహ్నం 2 నుండి 4:30 వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్త్ తో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జిరాక్స్ సెంటర్ లు కేంద్రం పరిసరాల్లో మూసివేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద ఏ.ఎన్.ఎమ్ లతో ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణకు, అభ్యర్థులకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, కంప్యూటర్లు, జనరేటర్, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఇఓ, డి ఎం, ఆర్టీసీ , డి ఎం, హెచ్ ఓ, జేఎన్టీయూహెచ్ చీఫ్ సూపర్డెంట్, ఎస్ ఈ ఎలక్ట్రిసిటీ, కలెక్టరేట్ ఏ.వో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి

**మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు**

**తాటిపర్తి విజయలక్ష్మి**

**దేవేందర్ రెడ్డి నారి మహిళా ఆరోగ్య సంకల్పంలో**

**భాగంగా సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



మహిళా అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి ్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కా లంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నియోజకవర్గం పట్టన కేంద్రంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నారీ మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ (సానిటరీ న్యాప్ కిన్ ) కార్యక్రమం లో భాగంగా పట్టణంలోని మహిళలలకు న్యాప్ కిన్స్ ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి ్మదేవేందర్ రెడ్డి గారూ మాట్లాడుతూ నారీ న్యాయ్ కార్యక్రమం ద్వారా మహిళా ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధి దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు నాయకత్వంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ నిలిచిందన్నారు. ఇలా దేశంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వం ద్వారా వచ్చిన నిధులను సద్వినియోగం చేసేందుకు ఉడాన్ ప్రియదర్శిని కార్యక్రమం ద్వారా న్యాప్ కిన్ లను పంపిణి చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళా సంక్షేమం కు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి పథకాన్ని మహిళా పేరు పైన ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే లక్ష ్యం గా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. జిల్లాలో మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్, మాజి మంత్రి జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పొలాస నందయ్య సహకారంతో జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టత దిశగా సమిష్టిగా ముందుకెళ్తామన్నారు. ప్రజలు ముఖ్యంగా మహిళా లోకం కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వం ను ఆదరించి, ఆశీర్వాదం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ బాధ్యులు నాగ లక్ష్మీ ్మ, సంతోషి, మమత, అనిత , అలిశెట్టి మమత తో పాటు మహిళలు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ ని కలిసిన జిల్లా వైద్యాధికారి సుజాత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ఆరోగ్యశాఖ అధికారిగా నియామకమైన సుజాత జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ ఉన్నారు.

చొప్పదండి వార్త

## బాబు మోహన్ చే అవార్డు అందుకున్న మిమిక్రీ కళాకారుడు పొన్నం శ్రీనివాస్

మల్యాల , ప్రభాతవార్త



మిమిక్రీ ఆర్టిస్ట్ టాలెంట్ అసోసియేషన్ తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించిన పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ జన్మదినం, ప్రపంచం మిమిక్రీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతి లో నిర్వహించిన కార్యక్రమంలో మల్యాల మండల కేంద్రానికి చెందిన మిమిక్రీ కళాకారుడు పొన్నం శ్రీనివాస్ గౌడ్ అవార్డు పొందారు, తెలుగు రాష్ట్రాల మిమిక్రీ కళాకారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పలువురు మిమిక్రీ కళాకారులు తమ స్వరాలతో ప్రతిభచాటగా, అందులో మల్యాల కు చెందిన పొన్నం శ్రీనివాస్ గౌడ్ మిమిక్రీ ప్రదర్శన ఆకట్టుకోగా, ఉత్తమ అవార్డును సాధించారు, ఈ మేరకు ప్రముఖ సినీ నటులు, మాజీమంత్రి బాబు మోహన్ ,ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్, వ్యవస్థాపకులు చంద్రముఖి చంద్రశేఖర్ , మిమిక్రీ మెగాస్టార్ శివారెడ్డి సమక్షంలో శ్రీనివాస్ ఉత్తమ మిమిక్రీ ఆర్టిస్ట్ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు,

## ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన సేవలందించాలి

**జగిత్యాల జిల్లా వైద్యాధికారి సుజాత**

మల్యాల, ప్రభాతవార్త




ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత అన్నారు, బుధవారం మల్యాల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు, ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న వివిధ ఆరోగ్య సేవలను , పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, అంతేకాకుండా ప్రభుత్వం చేపడుతున్న వివిధ ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాల అమలు పై సూచనలు, మార్గదర్శకాలతో పాటు చేపట్టాల్సిన అంశాలపై సిబ్బందికి సూచించారు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది సేవా నిబద్ధతను ప్రశంసించారు, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా ప్రోత్సహించాలన్నారు, బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా పీహెచ్ సి ని సందర్శించిన డి ఎం హెచ్ ఓ సుజాతకు మెడికల్ ఆఫీసర్ మోనిక మొక్కను ను అందించి సన్మానించారు, కార్యక్రమంలో డిపిఓ రవీందర్, హెచ్ ఈ ఓ రమేష్ సీనియర్ అసిస్టెంట్ సాదిక్ తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

## పోలీసుల విస్తృత వాహనాల తనిఖీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ బర్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి పట్టణ పరిధిలో విస్తృత వాహనాలతానికి చేపట్టారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టారు. పెద్దపల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి టెంపుల్ ఏరియా, కమాన్ కూడలి, బస్టాండ్, జెండా చౌరస్తా సమీపంలో, అదేవిధంగా పలు ఏరియాలో రాత్రంతా ఈ తనిఖీలు నిర్వహించారు. బ్రీత్ అనలైజర్ తో టెస్టింగ్ నిర్వహించి, మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు కేసులు నమోదు చేశారు. నూతన సంవత్సర వేడుకలను ఇండ్ల వద్దే ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు వర్ధన్ సిబ్బంది ఉన్నారు.

## కల్లెడ చిన్నారులకు అండగా నిలిచిన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:




జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ముగ్గురు చిన్నారుల దుస్థితి ప్రతి ఒక్కరి హృదయాలను కదిలిస్తోంది. ఈ విషాద ఘటనపై స్పందించిన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల, మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తూ ఆ చిన్నారులకు భరోసా కల్పించింది. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ద్వారా విషయం తెలుసుకున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు వెంటనే కల్లెడ గ్రామానికి చేరుకొని, పిల్లల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామ మాజీ సర్పంచ్ గంగాధర్‌ను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకున్న అనంతరం, ప్రస్తుతం వృద్ధులైన అమ్మమ్మ, తాతయ్య పిల్లలను చూసుకుంటున్నారని గుర్తించారు. గ్రామ పెద్దలు, బంధువులు కలిసి త్వరలోనే పిల్లలను ప్రభుత్వ హాస్టల్‌లో చేర్చడంతో పాటు వారి పేరుతో బ్యాంకు ఖాతా ప్రారంభించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితిని గమనించిన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వెంటనే స్పందించి, భక్తుల సహకారంతో తక్షణ సాయం అందించింది. ఒక నెలకు సరిపడే 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, పిల్లలకు అవసరమైన స్నాక్స్, దుప్పట్లు అందజేశారు. అంతేకాకుండా పిల్లల చదువు బాధ్యతను కూడా సంస్థ స్వీకరిస్తుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే భక్తుల సహకారంతో సమకూరిన సుమారు రూ.35 వేల మొత్తాన్ని పిల్లల పేరున బ్యాంకు ఖాతా తెరిచి ఎఫ్‌డీ రూపంలో భద్రపరచనున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి అనేక మంది దాతలు స్పందించి తమ వంతు సహకారాన్ని అందించారు. మంచిర్యాలకు చెందిన ఎల్ఐసీ ఏజెంట్ పురుషోత్తం రూ.5,000 విరాళం అందించగా, దుబాయ్‌లో నివసిస్తున్న సారంగాపూర్ వాసి చుక్క అంజి రూ.2,001 విరాళం అందించారు. కోరుట్ల మండలం మాదాపూర్ తపాల కార్యాలయంలో పనిచేస్తున్న అహోబిలం సుష్మ రూ.516 విరాళం అందించారు. సారంగాపూర్ గ్రామానికి చెందిన యువ రైతు ఏలేటి రాజేశ్వర రెడ్డి రూ.1,111 సహాయం చేయగా, వరంగల్‌కు చెందిన బోదె హిందు రెడ్డి రూ.2,000, సారంగాపూర్‌కు చెందిన సూర కోటేశ్వర్ రెడ్డి రూ.1,000, మహబూబాబాద్ కు చెందిన చోళ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ సాగర్ 2 వేలు, రామిడి తిరుపతిరెడ్డి 3000 విరాళంగా అందించారు. ఇదే సమయంలో జగిత్యాలకు చెందిన ప్రముఖ పిల్లల వైద్యులు, అరుణ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి తక్షణమే స్పందించి తన ఆసుపత్రి సిబ్బందిని గ్రామానికి పంపించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలింపజేశారు. అవసరమైన నిత్యావసరాలు అందించడంతో పాటు, భవిష్యత్తులో కూడా వైద్య సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేందర్, ఉత్తూరి గంగాధర్, ఠాకూర్ నారాయణ్ సింగ్, పిప్పరి రాజేందర్, వంగల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనాథలైన చిన్నారులకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరిపై భగవాన్ శ్రీ సత్యసాయి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని సేవా సమితి సభ్యులు ప్రార్థించారు. ఈ సంఘటన మరోసారి సమాజంలో మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించింది.

## ఉద్యోగ విరమణ పొందిన కార్మికునికి సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:

సింగరేణి ఓసిపి1 బేస్ వర్క్ షాప్‌లో మెయింటెనెన్స్ సెక్షన్‌లో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మూల భాస్కర్ రెడ్డి అలియాస్ ఎస్వి రావు బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపిటిసి బోనాల వెంకటస్వామి పటేల్ ఆధ్వర్యంలో బుధవారం శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ వెంకట్ స్వామి పటేల్ మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, కుక్క వరప్రసాద్ తదితరులున్నారు.



## అంగన్వాడి కార్యకర్తలకు వాటర్ బాటిల్స్ అందజేత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



అంగన్వాడి కార్యకర్తలకు వాటర్ బాటిల్ అందజేసినట్లు సర్పంచుల ఫోరం మాజీ కన్వీనర్ గోపి పరశురాములు తెలిపారు. బుధవారం మండలంలోని వట్టిమర్ల గ్రామంలో ఐ సి డి ఎస్ కోండ్రావుపేట సెక్టర్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వట్టిమల్ల గ్రామ మాజీ సర్పంచ్ గోపి పరశురాములు హాజరైన అంగన్వాడీ టీచర్లకు వాటర్ బాటిల్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు దరి చేరడంలో ముఖ్య భూమిక పోషిస్తున్న అంగన్వాడి కార్యకర్తల సేవలు అభినందనీయమన్నారు. అందుకే వారి సేవలను గుర్తించి తన వంతు సహాయంగా వాటర్ బాటిలను అందజేయడం జరిగిందన్నారు ఈ సమావేశంలో ఆయా గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మనగర్ వాసి సుదర్శన్‌కు డాక్టరేట్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మనగర్ గ్రామానికి చెందిన పెరంబుదూర్ సుదర్శన్‌కు సోషియాలజీ విభాగంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. చైల్డ్ ట్రాఫికింగ్,ఏ సోషియాలాజికల్ స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై సుదర్శన్ ఉస్మా నియా ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్ విష్ణుదేవ్ పర్యవేక్షణలో రీసెర్చ్ పూర్తి చేసినందుకు ఉస్మానియా యూని వర్శిటీ డాక్టరేట్ కు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపాడు. ప్రస్తుతం సుదర్శన్ ఎన్జీవో విభాగం హైదరాబాద్ లో వికలాంగుల ప్రత్యేక ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఆయనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ చిరివేరి విజయ విజయ్ గౌడ్, ఉప సర్పంచ్ సంపంగి యమున మైసరేడ్డి సుదర్శన్ ను అభినందించారు.

## మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడిగా తిరుపతి గౌడ్

### -శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అడ్లూరి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడిగా మండలంలోని చిలువ కోడూర్ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం సర్పంచులతో కలిసి ధర్మపురి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ తిరుపతి గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని నూతన సర్పంచులకు సూచించారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మండల సర్పంచుల కు తిరుపతి గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సహకారంతో సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మండలం లోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలు

మోతె, డిసెంబర్ 31 ప్రభాత వార్త:

మోతె మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామం లో నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో పోలీసులు విస్తృత రక్షణ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను ఆపి తనిఖీ చేసి, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వేడుకల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలుగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.




## ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 442, 176 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూములను జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్ డి ఓ రాధాబాయి బుధవారం పరిశీలించారు, వేములవాడ నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కాగా, వ్యవసాయ గోదాం ల నిర్మాణం, వ్యవసాయ యూనివర్సిటీ తదితర అవసరాల కోసం చందుర్తిలో స్థలాన్ని పరిశీలించారు, చందుర్తి మండల కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి మేరకు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థల పరిశీలన కోసం అధికారులను ఆదేశించగా అనువైన స్థలం కోసం అధికారులు చందుర్తిలో స్థలాన్ని పరిశీలించారు, ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ భూపతి సర్పంచ్ పులి సత్యం గౌడ్, ఉపసర్పంచ్ క్రాంతి మాజీ సర్పంచ్ గొట్టే ప్రభాకర్ ఆర్ ఐ లు శ్రీనివాస్, మహేందర్ సర్వేయర్ చామంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర చెట్టును తొలగించిన సర్పంచ్

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామన్నపేట, చందుర్తి గ్రామాల మధ్య కట్టపైన మైసమ్మ గుడి వద్ద ప్రమాదకరంగా మారిన చెట్టును బుధవారం గ్రామ సర్పంచి పోతరాజు భారతి-నగేష్ గ్రామస్తుల సహకారంతో తొలగించారు, ముందుగా కట్టపైన మైసమ్మకు పూజలు నిర్వహించి చెట్టును తొలగించారు, ప్రమాదకరంగా మారిన చెట్టును తొలగించిన సర్పంచ్ భారతి నగేష్ ను గ్రామస్తులు అభినందించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, ఉప సర్పంచ్ బసోజు వేణు, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో డ్రంక్ అండ్ డ్రైవ్

### -నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి :ఎస్సై ప్రశాంత్ రెడ్డి

ప్రభాతవార్త కోనరావుపేట:



కొనరావుపేట మండల కేంద్రంలో బుధవారం రాత్రి ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించరు మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలు కోరి తెచ్చుకోవద్దని మీ మీద మీ కుటుంబం ఆధారపడి ఉంటుందని అధికంగా మద్యం సేవిస్తే ఇంటి వద్దనే ఉండాలని నూతన సంవత్సర వేడుకలు కుటుంబీకల తో సంతోషంగా జరుపుకోవాలని స్నేహితులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న కూడా జాగ్రత్తగా వాహనాలు నడపకుండా ఇంటి వద్దనే వేడుకలు జరుపుకోవాలని అన్నారు ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు

# గౌడ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే

## -గౌడ సంఘం అధ్యక్షుడు నాచగోని దశరథం గౌడ్

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త: గౌడ కులస్తుల అభ్యున్నతికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కృషి చేస్తున్నారని గౌడ సంఘం అధ్యక్షుడు నాచగోని దశరథం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం కాలనీ గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రెస్ భవన్‌లో విలేరులతో మాట్లాడారు. సింగరేణి విస్తరణ కోసం గీతా కార్మికుల తాటివనాలను సింగరేణి నేలమట్టం చేయడంతో జీవనోపాధి లేకుండా పోయిందని అన్నారు. గతంలో వెంకట్రావుపల్లి, న్యూ మారేడు పాక లో కనీసం 800 కుటుంబాలు ఈత తాటి వనాలు చెట్లు ఎక్కి కల్లు అమ్ముకుంటూ జీవనోపాధి పొందుతూ జీవించేవారని అన్నారు. ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా ఈత తాటివనాల చెట్లను కోల్పోయి జీవనోపాధి కరువై వేరే ప్రాంతాలకు ఉపాధి కోసం తరలి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అసెంబ్లీలో మాట్లాడి గౌడ కుల బాంధవులకు జీవన అభివృద్ధి కోసం ఈత తాటి చెట్లను ఏర్పాటు చేసుకోవడం కోసం 40 ఎకరాలు కేటాయించాలని కోరడం ఆనందకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,



మంత్రి శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు అసెంబ్లీ వేదికగా గౌడల జీవనోపాధి సమస్యలను ప్రస్తావించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈత చెట్లు కోల్పోవడంతో గౌడలు ఉపాధి కరువుతో ఇబ్బందులు పడుతున్న అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తడం సంతోషకరమని తెలిపారు. ఆర్జీ 2 పరిధిలో సింగరేణి కాళీ ప్రదేశంలో గౌడ కులస్తులకు కోసం 40 ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కొంద్ర సత్యనారాయణ గౌడ్, దాసరి శ్రీనివాస్ గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, బండి వెంకట రాజం గౌడ్ ,మార్క రాజు గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంట్రాక్టర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, బత్తిని శరత్ గౌడ్, మహేందర్ గౌడ్, మహేష్ గౌడ్, శేఖర్ గౌడ్, రాజు గౌడ్, సురేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బాలు గౌడ్, యాదగిరి గౌడ్, సురేష్ గౌడ్ రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

# పల్లె ప్రకృతి వనాన్ని సందర్శన ఎపిడి

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని పెద్దపల్లి ఎపిడి సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కలను పరిశీలించారు. నాటిన మొక్కల వివరాలను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. మొక్కల నిర్వహణ, పెంపకం పట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనంలో ఎన్ని మొక్కలు నాటారు, ఎన్ని చనిపోయాయి అనే కోణంలో విచారణ చేపట్టి నివేదికలను పై అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బబ్లూ, ఇసి లక్ష్మణ్ తదితరులున్నారు.

# గ్రామ పంచాయితీ పాలకవర్గానికి సన్మానం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రం సర్పంచ్ బంగారమేష్ ఉపసర్పంచ్ గోలి సుధాకర్ ,పాలకవర్గానికి ఎడ బాటి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం హరిహరక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామపంచాయితీ పాలకవర్గానికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పాలకవర్గం గ్రామాభివృద్ధి కోసం స్వచ్ఛందంగా పాటుపడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిలిండర్ స్టవ్‌ల పంపిణీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని ఉన్నత ప్రాథమికోన్నత ప్రాథమిక పాఠశాలలకు గ్యాస్ స్టవ్వు సిలిండర్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు నాలుగు సిలిండర్లు మరియు స్టవ్ అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు రెండు సిలిండర్లు, స్టవ్వు గ్రామ సర్పంచ్ బంగారి రమేష్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బంగారి రమేష్ మాట్లాడుతూ ఇవ్వబడిన ఈ సిలిండర్ స్టవ్ ల సహాయంతో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికమైన ఆహారాన్ని అందివ్వాల్సిందిగా నిర్వాహకులను కోరడం జరిగింది.. అదేవిధంగా మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలకు సిలిండర్ల మరియు స్టౌ ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని రెండు మూడు రోజుల్లో అన్ని పాఠశాలకు అందుతాయి అని పేర్కొన్నారు.. వీటిని మధ్యాహ్న భోజన నిర్వాహకులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన మంచి ఆహారాన్ని అందించాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత అత్తే రాజారాం ఉపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు

# మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. మండలంలోని లక్కారం గ్రామంలో ఇటీవల మరణించిన దేవరకొండ మల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పారుపల్లి గ్రామంలో బోడ రాములు మరణించగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ముత్తారంలో పోతరాజు ముత్తమ్మ, అమ్ము లక్ష్మి, ఉమ్మల్ల ఓదెలు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఓడేడు గ్రామంలో శ్రీపతి మల్లయ్య మరణించగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ముత్తారం సర్పంచ్ సుదాటి రవీందర్ రావు, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మతి ఆశాలు, శేరు స్వామి, దామోదర్, నాయకులు అమ్ము శ్రీనివాస్, అలువోజు రవీంద్ర చారి, అమ్ము ఓదెలు తదితరులున్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

రామగిరి, ప్రభాతవార్త:



భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను గోదావరిఖని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మెరుగు శ్రీకాంత్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్మికులందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.షరీఫ్, బైరి శంకర్, కుక్క మల్లేష్, గాదె సారయ్య పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన విష్ణుబత్తుల గోపి తల్లి విష్ణుబత్తుల సుమతమ్మ అనారోగ్యంతో మరణించగా మృతు రాలి కుటుంబానికి 6వ వార్డు సభ్యురాలు వేల్పుల మణిశ్వరీ శ్రీశైలం 25కిలోల బియ్యాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్ తదితరులున్నారు.

# పుట్టిన రోజు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో సంకె విద్యా రాజ్‌కుమార్ మిత్రుడు నితీష్ కుమార్ మొదటి జన్మదిన వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ముత్తారం సర్పంచ్ సుదాటి రవీందర్ రావు, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

# బీర్పూర్ మండలంలో పర్యటించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

– రోళ్లవాగు అరగుండాల ప్రాజెక్టుల పరిశీలన...

ప్రజా సమస్యలు తీర్చడానికి ఎల్లప్పుడూ ముందు ఉండే ప్రజా నాయకుడుమాజీ మంత్రి జీవన్ రెడ్డి అంటున్న బీర్పూర్ మండల రైతులు.





**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో మాజీ మంత్రి తాడిపత్రి జీవన్ రెడ్డి పర్యటనలో భాగంగా రోడ్ల వాగు, అరగుండాల ప్రాజెక్టులను పరిశీలించారు. రైతులు నీటి విడుదల లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు రోల్లవాగు పనులు ఇంకా పూర్తి కాలేదని సమస్యలు తెలుపగా రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడి పనులు పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని వాటికి అవసరమైన నిధులు మంజూర ఆయ్యే విదంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. మండలంలో పర్యటిస్తు సమస్యలను తెలుసుకుంటూ మంత్రితో మాట్లాడిన నిమిషాలలోనే నిధులు మంజూరు కావడంతో రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్కి . మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి కి మండల ప్రజలు రైతులు యువకులు మత్స్య కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. అరగుండాల ప్రాజెక్టును సందర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అరగుండాల ప్రాజెక్టు ప్రధాన సమస్య వాటర్ స్టోరేజ్ నిలువ కావలసిన నీరు రోళ్లవాగు వాగులో నుండి రావాలివాగుపై ఆధారపడినటువంటి కరెంటు మోటార్లు 100కు పైన ఉండడం తోని కిందకు నీరు దిగడం ఇబ్బందికరమైపోయింది వచ్చిన వారం రోజులలో వాగు సి పేజీకి పోయింది మళ్లీ అరగుండాల ప్రాజెక్టుకు చేరాలి అంటే రెండు రోజులు నీరు పొడగిస్తే కానీ నీరు చేరే అవకాశం లేదనీ అన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లడంతోని సి ఈ తో మాట్లాడి డి5312ఎల్ దాదాపు 500 క్యూసెక్కులు 12 ఎల్ కి పెంచుకోవడంతోని నీరు చేరుకుంటుంది అని తెలిపారు. అరగుండాల కెనాల్ గేట్ విరిగిపోవడం జరిగిందని దీనిని మరమ్మతులు చేయడానికి 75,000 అంచన తోని కింది కెనాల్ కూడా డిస్ట్రిబ్యూషన్ సిస్టం మొత్తం జంగల్ నిండి పోయిందని తెలిపారు. ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా కాలువలను మరమ్మత్తులు చేసుకునే అవకాశం ఉంటే బాగుంటుంది అని లేకపోవడంతోని రెండు లక్షల రూపాయల అంచనా తోని రూపొందిస్తే మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతోనే వారు కలెక్టర్ తో మాట్లాడి 75000 రూపాయలతో స్లూయిస్ గేట్ల మరమ్మత్తులతో పాటుగా కాలువ శుద్ధి చేస్తేనే గాని కిందికి నీరు వచ్చే అవకాశం ఉంటుందనీ తెలిపారు. రోళ్లవాగు గతంలో ఉన్న .25 టిఎంసిని నిలువ చేసుకోవడం కొరకు ఫారెస్ట్ వారు కూడా అభ్యంతరం తెలపలేదు. .25 టి ఎం సి కంటే అదనపు స్టోరేజ్ దానికి అదనపు రిజర్వ్ ఫారెస్ట్ గురవుతున్న దానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా క్లియరెన్స్ కొరకు పంపారని అన్నారు. 25 టీఎంసీ నీరు స్టోరేజ్ చేసుకున్నట్లయితే రోళ్లవాగు దిగువ భాగాన బీర్పూర్ నరసింహులపల్లె తుంగూరు కొల్వాయి కమ్మునూరు అరగుండాలకు కూడా నీరు వచ్చే అవకాశం ఉంటుంది ఎగువ భాగాన చెర్లపల్లి కండ్లపల్లి మంగేళ రంగసాగర్ నుండి వస్తాయి మూడు గేట్లు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని రెండు వారాల లోపల తయారు అవుతున్నాయి గేట్లు అమర్చినట్టు అయితే రబి కాకుండా భవిష్యత్తులో కూడా ఇబ్బంది ఉండదని తెలిపారు. అధునీకరణ అని తెరమీద తేవడంతోని గతంలో ఉన్న పాయింట్25 టీఎంసీని కూడా సక్రమంగా వినియోగించుకోలేకపోయాం రైతులతో పాటుగా మత్స్య కార్మికులకు అన్యాయం జరిగింది పోయిన 4 సంవత్సరాల నుండి చెరువులో నిల్వ ఉన్న కోట్లాది రూపాయల విలువచేసే మత్స్య సంపద అంతా గోదావరిలో పోయిందన్నారు. 4 సంవత్సరాల నుండి మళ్లీ చేపనారు పోసింది లేదు మత్స్య కార్మికులు పూర్తిగా జీవనాధారం కోల్పోయారు ఈ సంవత్సరం వారికి చేపనారు పోయించి భవిష్యత్తులో చేప మత్స్య సంపద పెంచుకునే విధంగా తోడు నిలవడం జరుగుతుంది అరగుండాలలో కూడా చేపనారు పోయిస్తాం రైతులకు మత్స్య కార్మికులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కమ్మునూరులో లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనం జరిగింది కాపర్ వైర్ ఆయిల్ దొంగతనం జరిగింది వాటి మరమ్మతులకు కూడా అంచనా రూపొందించామన్నారు. మంగేళ కూడా దొంగతనం జరిగింది నిధులు సమకూర్చుకొని జనవరి15 లోగా నీరు ఇచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొల్వాయి లో గత సంవత్సరం లిఫ్ట్ ఇరిగేషన్ లో ఇసుక పేరుకుపోయింది దాని మరమత్తులు జరుగుతుండగా లేబర్ ప్రమాదానికి గురి కావడంతోని మధ్యలో ఆగిపోయింది రెండు రోజులలో లేబర్ కూడా వస్తున్నారు కొల్వాయి సంబంధించినటువంటి లిఫ్ట్ కూడా వారం రోజులలో మొదలయ్యేల చేయడం జరుగుతుందని తెలిపారు. బీర్పూర్ మండలం అంతా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నది కాబట్టి సమస్యలు పరిశీలించాలని రైతాంగం కోరడంతోని ప్రత్యేకంగా ఈ పర్యటనకు రావడం జరిగిందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు చక్రు నాయక్ చాలా కాలం నుండి ఇక్కడ పనిచేస్తున్నారు వీటిపై అవగాహన ఉన్నది వారి సలహాలు సూచనలతో కావలసిన అంచనాలు రూపొందించి ముందుకు పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగి రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె జితేందర్, మసర్తి రమేష్, మాజి సింగిల్ విండో చైర్మన్ నవీన్ రావు, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్ సర్పంచులు శ్రీనివాస్, రంగు లక్ష్మణ్, బనక సతీష్, శేఖర్ మాజీ సర్పంచ్ బనక శంకర్, యువజన కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, సురేందర్, వీరేష్, ఆడెపు తిరుపతి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు రైతులు మత్సకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ శిక్షణ

## శిక్షణలో పాల్గొన్న పిఎం శ్రీ ఉపాధ్యాయులు

బీర్ పూర్ ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలానికి చెందిన పిఎంసి ప్రధానోపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర స్థాయి ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ శిక్షణ లో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో పి.ఎం. శ్రీ స్కూల్స్ ఉపాధ్యాయులకు న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 లో భాగంగా ఎస్సి.ఈ.ఆర్.టి నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాం ఫర్ డి.ఆర్ పి.ఆన్ (ఐ సి టి) ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ" శిక్షణ కార్యక్రమం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రం హైదరాబాదులో రెండు రోజులు శిక్షణను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ టూల్స్ విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు పాఠ్యాంశములో ఉపయోగపడే విధానం గురించి, ఇందులో గూగుల్ ఫాం, గూగుల్ షీట్, గూగుల్ డాక్, గూగుల్ స్లైడ్స్, హెచ్ 5 పి ఆప్స్, లుమిని సాఫ్ట్వేర్, క్రియేటివ్ కామన్స్ ,కంప్యూటర్ల ద్వారా ప్రాక్టికల్ గా అవగాహన చేశారన్నారు. జగిత్యాల జిల్లా డీఈవో ఎంపిక చేసిన( దీళిశీ) డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ జూపాక సుదర్శన్, పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ , బోండ్ల రాజేందర్, వి .శ్రీధర్ ,కే .శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ శిక్షణలో కార్యక్రమం అనంతరం ఎస్ సి ఈ ఆర్ టి, ఐ. సి .టి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సి హెచ్. ఇందిరా ప్రియదర్శిని, వి. పద్మప్రియ, ఏ. లక్ష్మీకాంతం ఎస్ ఆర్పి, కే .రవికుమార్ ఎస్ ఆర్పి గార్ల చేతుల మీద నుండి అటెండెన్స్, అప్రిసియేషన్ సర్టిఫికెట్లను స్వీకరించడం జరిగిందని తెలిపారు.

# ధర్మపురి వార్త

## ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో
# గొల్లపల్లి సర్పంచ్‌కి సన్మానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ శ్రీ మల్లికార్జునస్వామి యాదవ ఒగ్గు పూజారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాల్వ మనోజ్ ఆద్వర్యం లో బుదవారం గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజసతీష్ రెడ్డి కి శాలువాలతో సత్కరించి ఘన సన్మానం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలుపొందడం హర్షించదగ్గ విషయమని గ్రామం లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ అన్ని రంగాలలో గ్రామాభివృద్ధి చేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేలా శ్రీ మల్లికార్జున స్వామి ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి యాదవ ఒగ్గు పూజారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాలువ మనోజ్ యాదవ్, ఒగ్గు పూజారులు కాల్వ పెద్ద మల్లయ్య, కాల్వ పెద్ద రాజయ్య, కాల్వ మల్లేష్, కాల్వ రాయమల్లు, కాల్వ రాజయ్య, గడ్డం గంగమల్ల, నక్క కొమురయ్య, పెరుగు వేణు, నక్క నగేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల
# అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

బుగ్గారం ప్రభాత వార్త:



బుగ్గారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ జన్మదిన వేడుకలను బుధవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నగునూరి నర్స గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నర్స గౌడ్ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, వెల్గొండ సర్పంచ్ నీలం నందిని సంతోష్, సిరికొండ సర్పంచ్ పంచిత ధర్మరాజు, చిన్నాపూర్ సర్పంచ్ గట్టు శారద గంగన్న, సందయ్యపల్లె సర్పంచ్ గాదె మహేష్, బుగ్గారం ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, బంద్ర అంజి, గజ్జెల విజయ్, చట్ట శ్రీనివాస్, మ్యాకల వెంకటేశ్, తాండ్ర సత్యనారాయణ రావు, కొండపల్లి సంతోష్ రావు, గాదె తిరుపతి, కోడిమ్యాల రాజన్న, కస్తూరీ మల్లేష్, కుంట మహేష్, నంది తిరుపతి, సమిత్, తాడెపు లింగన్న, మాసర్తి నర్సయ్య, దసర్తి పోసన్న, పోనకంటి కైలాసం, పరుమాల సత్తన్న, నక్క శంకర్, గజ్జెల జనార్దన్, కుంటాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో రెండో విడత రాజకీయ వేడి..!

◆ పైరవీల్లో ఆశావాహులు

◆ త్వరలో వెలువడనున్న అధికారిక ఉత్తర్వులు




**ముత్తారం, ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికలు ముగిశాయో లేదో పల్లెల్లో రెండో విడత రాజకీయ వేడి మొదలయ్యింది. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసి ఇటీవలనే కొత్త పంచాయతీ పాలక వర్గాలు కొలువుదీరాయి. అయితే పల్లెల్లో ఇప్పుడు కో ఆప్షన్ సభ్యుల చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ పాలనలో భాగస్వామ్యం వహించే ముగ్గురు కో ఆప్షన్ సభ్యుల ఎంపికపై ఆశావాహుల కన్ను పడింది. వార్డు సభ్యులతో సమానమైన ప్రొటోకాల్, గౌరవ ప్రదంగా ఉండే ఈ పదవుల కోసం స్థానిక నాయకులు మండల నాయకులు, జిల్లా నాయకులతో పైరవీలు కొనసాగుతున్నారు. అయితే సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించి గ్రామాల అభివృద్ధి పనుల్లో నిమగ్నమయ్యారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో ముగ్గురు సభ్యులను కో ఆప్షన్ పద్ధతిలో ఎంపిక చేయాల్సి ఉండటంతో ఆ పదవుల కోసం ఆశా వాహులు చెక్కర్లు కొడుతున్నారు. కో ఆప్షన్ సభ్యులు గ్రామ సభ చర్చల్లో పాల్గొనేందుకు వీలు ఉంటుంది కానీ ఏదైనా అంశంపై తీర్మాణం చేసేటప్పుడు ఓటు వేసే హక్కు వీరికి ఉండదు. వలం గ్రామ అభివృద్ధిలో సలహాదారులుగా మాత్రమే వీరి పాత్ర పరిమితమై ఉంటుంది. గ్రామ సమైక్య అధ్యక్షురాలిని ఎంపిక చేసి మహిళా సంఘాల బలోపేతం కోసం మహిళా సాధికారత ప్రతిధిగా ఆమెకు ఒక స్థానం ఉంటుంది. ప్రభుత్వ కార్యకలాపాలు, జీవోలు, పాలనా పరమైన అంశాలపై పట్టున్న ఓ విశ్రాంత ఉద్యోగిని సభ్యునిగా ఎంపిక చేస్తారు. దీని వల్ల పంచాయతీ నిర్ణయాల్లో చట్టపరమైన ఇబ్బందులు లేకుండా చూసే అవకాశం ఉంటుంది. గ్రామ అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీకి భూమి దానం చేసిన వారు, భారీగా విరాళాలు ఇచ్చిన దాతలు లేదా గ్రామ అభివృద్ధికి తోడ్పడే ఎన్ఆర్ఐకి మూడవ స్థానం టాయిస్తారు. అయితే ఈ పదువుల ఎంపికలో సర్పంచ్, ఎమ్మెల్యే నిర్ణయం కీలకం కావడంతో ఆశావాహులు వారి చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం త్వరలోనే ఈ నియామక ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. పంచాయతీ నిధులను వినియోగించడం, అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయడంలో ఈ ముగ్గురి సభ్యుల పాత్ర కీలకం కానుంది. ఎంపికైన వారు గ్రామాభివృద్ధికి తోడ్పడుతారా లేక వలం రాజకీయ పునరావాసంగా ఈ పదవుల్లో ఉంటారా అనేది వేచి చూడాల్సిందే.

## ఎల్‌యండి నుండి కాకతీయ కేనాల్‌కు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



దిగువ మానేరు డ్యామ్ నుండి కాకతీయ కాలువకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నీటిని విడుదల చేశారు. బుధవారం ఎల్ఎండీ హెడ్ రెగ్యులేటర్ వద్ద సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్సారెస్పీ అధికారులతో కలిసి ఆయన స్విచ్చాన్ చేసి నీటి కాలువలోకి విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ లోయర్ మానేరు డ్యామ్ కింద గల సాగులో ఉన్న ఆయకట్టు రబీ(యాసంగి) పంటలకు సాగునీరందించాలనే ఉద్దేశంతోనే కాకతీయ కాలువకు నీటిని విడుదల చేస్తున్నామన్నారు. 3,04,875 ఎకరాల్లో ఐడీ పంటలు, 3,85,820 ఎకరాల్లో తడి పంటలు వెరసి 6,90,695 ఎకరాల ఆయకట్టుకు 45.175 టీఎంసీల నీటి అవసరమని ప్రభుత్వం అంచనా వేసిందన్నారు. అందులో భాగంగానే ఇవాళ్టి నుంచి మార్చి మాసాంతం వరకు ప్రతి రోజు 5000క్యూసెక్కుల చొప్పున నీరు విడుదల చేస్తామన్నారు. ఎల్ఎండీ నుంచి విడుదల చేస్తున్న నీరు మూడు జోన్లలో పరిధిలోని ఆయకట్టుకు సాగునీరందుతుందన్నారు. 1వ జోన్ పరిధిలో కర్ధిగర్ నుంచి మానకొండూర్, హుజూరాబాద్, పరకాల, భూపాలపల్లి, నర్సంపేట, డోర్నకల్, మహబూబాబాద్, వర్ధన్నపేట మండల్లోని 3,51,541 ఎకరాలకు, 2వ జోన్ పరిధిలో వర్ధన్నపేట నుంచి పాలకుర్తి, డోర్నకల్, పాలేరు, మధిర, తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ మండలాల్లో 3,39,154 ఎకరాలకు నీరందుతుందని ఎమ్మెల్యే వివరించారు. సమానంగా నీటి పంపిణీ కోసం ఆన్ , ఆఫ్ విధానం ద్వారా ఆరు తడులకు 90 రోజులపాటు నీరందిస్తామని ఆయన చెప్పారు. కాకతీయ కాలువ ఆయకట్టు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ పర్యవేక్షక ఇంజినీర్ పి.రమేశ్, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఈ.సదయ్య, సంజన, కిరణ్ కుమార్, డీఈ డి.శ్రీనివాస్, ఏఈలు వంశీధర్, వెంకటేశ్, తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, సమద్, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి, వాల అంజుత్ రావు, ఎల్లారెడ్డి, బక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించి, రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం ఆకస్మిక తనిఖీలో క్రిటికల్ కేర్, ఆర్థోపెడిక్ సర్జరీ బ్లాక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్, "వైద్యులు, సిబ్బంది తప్పకుండా హాజరుకొని రోగుల ఫిర్యాదులు రాకుండా చూడాలి. ప్రభుత్వ ఆసుపత్రులు గొప్ప సేవలు అందించాలి" అని సూచించారు. సంబంధిత అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాళ్ సింగ్, డాక్టర్లు కృపాబాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులకు పదవీ విరమణ సన్మానం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**




కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఇద్దరు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పోలీసు కంట్రోల్ రూమ్ ఎస్సై శ్రీనివాస్, ఏ.ఆర్. విభాగం నుండి ఎస్సై రాంచందర్ లు బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి సీపీ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. సీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన ఇరువురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లు వెంకటరమణ , భీంరావు, రిజర్వు ఇన్స్పెక్టర్ (సంక్షేమం) మేడ కిరణ్ కుమార్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై సురేందర్ , ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలి

### -యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజస్వి ప్రకాశ్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

రానున్న మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆ విభాగం కరీంనగర్ జిల్లా ఇంచార్జీ పెద్దెల్లి తేజస్వి ప్రకాశ్ పిలుపునిచ్చారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్ సమావేశ మందిరంలో జరిగిన యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తేజస్వి ప్రకాశ్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంతోపాటు ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్లాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాల్సిందేనని, కష్టానికి తగిన గుర్తింపు, ప్రతిఫలం తప్పకుండా లభిస్తుందన్నారు. తన రాజకీయ ప్రస్థానమే ఇందుకు ఉదాహరణ అని చెప్పుకున్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేసిన ప్రతి కార్యక్రమాన్ని తప్పనిసరిగా విత్ ఐవైసీ యాప్‌లో అప్లోడ్ చేయాలని, అది భవిష్యత్తులో అవకాశాలకు, బాధ్యతలకు కీలకంగా మారుతుందన్నారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామస్థాయి యువజన కాంగ్రెస్ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని ఆమె చెప్పారు. యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిబద్ధతతో పని చేసి పార్టీకి మంచిపేరు తేవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్లలో 20 శాతం యువజన కాంగ్రెస్ నాయకులకు వచ్చేలా పార్టీ అధిష్ఠానం కృషి చేస్తున్నదని తేజస్వి ప్రకాశ్ చెప్పారు. యువతే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు అని, పార్టీ బలోపేతం, అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పనిచేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులు అట్లా అనిల్, అసెంబ్లీ కమిటీ నాయకులు శానకొండ శరత్ , ముంజ స్వాతి, మహేష్ చంద్ర , సిద్ధార్థ , అరవింద్, వైశాలి, ఇసాముద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోండ్ర సురేష్ , సందీప్ , కర్రె మణికంఠ , ఆడేపు అజయ్ , రాపోలు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

